ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 113 శుక్రవారం 10 - 04 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 113 Friday 10 - 04 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## ఎమ్మెల్యేలందరూ కలిసి ఆయనను సీఎంగా ఎన్నుకున్నారు

- జీవన్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అసహనం
- ముఖ్యమంత్రిపై జీవన్ రెడ్డి విమర్శలను తప్పుబట్టిన టీపీసీసీ చీఫ్
- ఎమ్మెల్యేలందరూ కలిసి ఆయనను సీఎంగా ఎన్నుకున్నారని వెల్లడి
- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు భవిష్యత్తులో కలిసిపోతాయని జోస్యం



**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 09 :**
కాంగ్రెస్ పార్టీకి కొన్నిరోజుల క్రితం రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిపై ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. ముఖ్యమంత్రిపై విమర్శలు జీవన్ రెడ్డికి సరికాదని అన్నారు. ఎమ్మెల్యేలందరూ కలిసి ఆయనను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారని తెలిపారు.నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఇప్పుడు చేపడుతున్న పద్ధతికి తాము వ్యతిరేకమని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనాభా ఆధారంగా పునర్విభజన చేస్తే దక్షిణ భారతదేశం నష్టపోతుందని అన్నారు. దక్షిణ భారతదేశానికి అన్యాయం జరగకూడదనే తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఈ రెండు పార్టీలు కలిసిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై చేస్తున్న విమర్శలకు ఆధారాలు ఉంటే హరీశ్ రావు చూపించాలని డిమాండ్ చేశారు. తాము చర్చకు సిద్ధమని సవాల్ చేశారు.

- మిగతా 2 లో

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో జనగామ ఎమ్మెల్యే


2 లో

- కేంద్ర పథకం పేరుతో జనగామ ఎమ్మెల్యే నుంచి రూ.1 లక్ష వసూలు చేసిన సైబర్ నేరగాళ్లు
- ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ సెక్రటరీని అంటూ ఎమ్మెల్యేకు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్
- వికసిత్ భారత్ పథకం పేరుతో ఎమ్మెల్యే నుంచి రూ.1 లక్ష వసూలు చేసిన సైబర్ నేరగాడు
- జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే


2 లో

## బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నా

- కేటీఆర్‌తో భేటీ అనంతరం జీవన్ రెడ్డి
- బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తే రాష్ట్ర భవిష్యత్తుకు పాటుపడవచ్చని వ్యాఖ్య
- శేషజీవితంలో కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం వచ్చిందన్న జీవన్ రెడ్డి
- జీవన్ రెడ్డి నివాసానికి చేరుకుని పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్


2 లో

## సౌదీ కీలక ఆయిల్ పైప్‌లైన్‌పై డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ దాడి

- అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత కొన్ని గంటల్లోనే ఘటన
- హర్మూజ్ జలసంధికి ప్రత్యామ్నాయ మార్గం కావడంతో పెరిగిన ఆందోళన
- అంతర్జాతీయ మార్కెట్లో మళ్లీ చమురు ధరలు పెరిగే అవకాశం

## బెంగాల్‌లో బీజేపీ అద్భుత విజయం సాధిస్తుంది

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- ఐదేళ్ల క్రితం నాటి నందిగ్రామ్ ఫలితమే ఇప్పుడు బెంగాల్ అంతటా వస్తుందన్న మోదీ
- బెంగాల్ అభివృద్ధికి, చరిత్ర తిరగరాయడానికి ఉపయోగపడే ఎన్నికలు అన్న ప్రధాని
- బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ మోసాలు ప్రజల ముందు ఉంచుతామని వ్యాఖ్యలు



**వార్త సంధ్య, ఢిల్లీ, ఏప్రిల్ 09 :**
బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, బీజేపీ అద్భుత విజయం సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. హల్దియాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఐదేళ్ల క్రితం నందిగ్రామ్‌లో మమతా బెనర్జీ ఓడిపోయారని గుర్తు చేశారు. ఈసారి రాష్ట్రమంతా అదే ఫలితం వస్తుందని అన్నారు. ఇప్పుడు భవానీపూర్‌లో (మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు) కూడా అదే ఫలితం వస్తుందని అన్నారు.ఈ ఎన్నికలు బెంగాల్ అభివృద్ధికి, బెంగాల్ చరిత్రను తిరగరాయడానికి ఉపయోగపడే ఎన్నికలు అన్నారు. భారత్ ఎంతో వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధి విషయంలో అడ్డుపడుతోందని విమర్శించారు. ప్రైవేటు రంగాల్లో సామాన్యులను ఉద్యోగాల నుంచి తొలగించి చొరబాటుదారులకు అవకాశం కల్పిస్తోందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ మోసాలు ప్రజల ముందు ఉంచుతామని మోదీ పేర్కొన్నారు.బెంగాల్ యువతను తృణమూల్ కాంగ్రెస్ ఎంతో మోసం చేసిందని, ఆ పాపాలు ఊరికే పోవని హెచ్చరించారు. బెంగాల్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ రాగానే కేంద్ర పథకాలు ఇక్కడ అమల్లోకి వస్తాయని హామీ ఇచ్చారు. తృణమూల్ కాంగ్రెస్ హయాంలో

- మిగతా 2 లో

## తెలంగాణలో భర్తపై కోపంతో భార్యను చెట్టుకు కట్టేసిన గ్రామస్థులు

- సంగారెడ్డి జిల్లా కంగ్టి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాసోల్‌లో ఘటన
- పలువురి నుంచి డబ్బులు తీసుకుని పారిపోయిన అంగన్వాడీ టీచర్ భర్త
- పోలీసులకు ఫిర్యాదు చేసిన అంగన్వాడీ టీచర్

**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 09 :**
తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో ఒక అంగన్వాడీ ఉపాధ్యాయురాలిని చెట్టుకు కట్టేసిన ఘటనలో కంగ్టి పోలీసులు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. కంగ్టి మండలం రాసోల్‌లో ఈ ఘటన జరిగింది. అంగన్వాడీ ఉపాధ్యాయురాలి భర్త తమ నుంచి డబ్బులు తీసుకుని పారిపోయాడంటూ ఆమెను గ్రామస్థులు చెట్టుకు కట్టేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కంగ్టి మండలంలోని దామరగిద్ద గ్రామానికి చెందిన వసంతకుమారి రాసోల్ గ్రామంలో అంగన్వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

- మిగతా 2 లో



## ఒప్పందం అమలయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదు

- ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక
- ఇరాన్‌తో ఒప్పందం అమలయ్యే వరకు బలగాల ఉపసంహరణ లేదన్న ట్రంప్
- ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక
- ఇరాన్ చుట్టూ అమెరికా సైన్యం, ఆయుధాలు మోహరించి ఉంటాయని స్పష్టీకరణ


2 లో


2 లో

## జగన్ 'మావిగన్ జోకర్'గా మిగిలారు

- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రకు 23 ఏళ్లు పూర్తి
- సోషల్ మీడియా వేదికగా షర్మిల ప్రకటన
- సోదరుడు జగన్ పై విమర్శల వర్షం
- వైఎస్ పేరును వాడుకున్నారే తప్ప ఆయనకు వారసుడు కాలేకపోయారని వ్యాఖ్యలు

## 'మావిగన్' అన్నాడు... ఇంకా నయం 'వాటికన్' అనలేదు


2 లో

- జగన్ పై చంద్రబాబు సెటైర్
- జగన్ 'మావిగన్' ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు ఎద్దేవా
- వాటికన్‌ను రాజధానిగా సూచించనందుకు సంతోషమంటూ వ్యంగ్యం
- అమరావతే ఏకైక, శాశ్వత రాజధాని అని పునరుద్ఘాటన
- వైసీపీ ఒక సైకో పార్టీ అని చంద్రబాబు తీవ్ర విమర్శలు
- విధ్వంసం సృష్టించే శక్తులను ఓడించాలని ప్రజలకు పిలుపు

## సామాన్య ప్రజల ఆస్తులకు భద్రతే లక్ష్యం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- అందుకే కొత్త పాసు పుస్తకాలు ఇస్తున్నామన్న సీఎం చంద్రబాబు
- జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామన్న సీఎం
- అవినీతి లేకుండా పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని, ఎవరూ ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకువచ్చామన్న సీఎం
- 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం
- జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ
- 'మీకు ఇచ్చే పాస్ పుస్తకాలను ఎవరూ తారుమారు చేయలేరన్న ముఖ్యమంత్రి చంద్రబాబు



**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 09 :**
భూమి అనేది కేవలం ఆస్తి మాత్రమే కాదని అది జీవనాధారం, భద్రత, గౌరవమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సామాన్య ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే లక్ష్యంతోనే పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నట్లు బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని సూరేపల్లిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ఇక్కడకు వచ్చినట్లు చంద్రబాబు తెలిపారు.మీ సంతోషంతో నా జన్మ ధన్యమైంది: పట్టాదారు పాస్‌పుస్తకం తమ చేతికందినప్పుడు ప్రజల్లో కలిగిన సంతోషం చూసి జన్మ ధన్యమైందని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఎంత విధ్వంసం అవ్వాలో అంత అయిందని, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు.

- మిగతా 2 లో

# సంపాదకీయం

## కలిసికట్టుగా ప్రజారోగ్య పరిరక్షణ!

ఆరోగ్యవంతమైన ప్రజలే ఏ దేశానికైనా వెన్నెముక. నేడు ఆ వెన్నెముక మన దేశంలో వయస్సుతో నిమిత్తం లేకుండా అనారోగ్యం పాలవుతోంది. వైద్యం, శస్త్రచికిత్సల, ఆర్థిక భారం తప్పడం లేదు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం "శాస్త్ర, సాంకేతికతల ఆధారంగా ప్రపంచవ్యాప్త సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కోసం సంఘటితమవుదాం!" అనే నినాదాన్ని ఇచ్చింది. కేవలం మనుషుల పైనే దృష్టి పెడితే ఆరోగ్య పరిరక్షణ సాధ్యం కాదని, అడవులు, చెట్లు, జంతుజాలాల పరిరక్షణతో పర్యావరణ పరిరక్షణ ద్వారానే మనిషి ఆరోగ్య పరిరక్షణ సాధ్యమవుతుందని ఈ నినాదం లక్ష్యాలలో ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టం చేస్తోంది.మన దేశ ప్రజారోగ్య పరిస్థితుల విషయానికొస్తే... పరాన్నజీవ (పారాసైటిక్), బ్యాక్టీరియల్, ఫంగల్, వైరల్ అంటువ్యాధులు తగ్గినట్లు కనిపిస్తున్నా వ్యాప్తి మాత్రం జరుగుతూనే ఉంది. కొన్ని రాష్ట్రాలలో కొన్ని సీజన్లలో ఆయా వ్యాధులు విజృంభిస్తూనే ఉన్నాయి. కరోనాలా అవి విరుచుకుపడనందున మనం వాటిపై దృష్టి సారించడం లేదు. పరాన్నజీవ వ్యాధుల్లో ఇంకా మలేరియా మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. బ్యాక్టీరియల్ వ్యాధుల్లో టైఫాయిడ్, న్యుమోనియా, ఆంత్రాక్స్, మెలిడియోసిస్, స్క్రబ్‌టైఫస్ వంటి వ్యాధుల్ని చూస్తూనే ఉన్నాం. క్షయ వ్యాధి వ్యాప్తి వేగం పెరుగుతున్నదని ప్రభుత్వ గణాంక వివరాలే తెలుపుతున్నాయి. ఫంగల్ వ్యాధుల వల్ల కూడా మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. కరోనా, డెంగ్యూ, చికెన్ ఫాక్స్, చికెన్‌గునియా, ఎన్‌సెఫిలైటిస్, నిఫా, బర్డ్ ఫ్లూ, మీజిల్స్ వంటి వ్యాధులతో పాటు ప్రమాదకర హెచ్‌ఐవీ, హెపటైటిస్‌బి, హెపటైటిస్‌సి వంటి వైరల్ వ్యాధులు ఆరోగ్య సమస్యల్ని సృష్టిస్తూనే ఉన్నాయి.అంటు వ్యాధులలో వైరల్ వ్యాధులకు తప్ప మిగతా అన్ని రకాల వ్యాధులకు పూర్తి చికిత్స ఉన్నా, మరణాలు సంభవించడం మన ఆరోగ్య వ్యవస్థ విఫలత్వానికి నిదర్శనం. దేశవ్యాప్తంగా మధుమేహం, అధిక రక్తపోటు, క్యాన్సర్ బాధితుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. ఇవి జీవితకాలం క్రమం తప్పకుండా మందులు వాడాల్సిన దీర్ఘకాలిక వ్యాధులు కావడంతో ప్రజలపై ఎంతో ఆర్థిక భారం పడుతోంది. ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు, అగ్ని, రోడ్డు ప్రమాదాలు కూడా ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగిస్తున్నాయి. పుట్టుకతో జన్యుపరంగా వచ్చే వ్యాధులు, అవయవ నిర్మాణ లోపాలతో పుట్టే శిశువుల సంఖ్య నేడు పెరిగిపోతోంది.ప్రజారోగ్య చైతన్యం, పరిసరాల పరిశుభ్రత, వైద్య సదుపాయాల కొరత వంటి ప్రధాన అంశాలలో ప్రజలు, ప్రభుత్వం సంయుక్తంగా కృషి చేస్తేనే మంచి ఫలితాలు సాధించగలం. నేడు ప్రజలందరికీ పౌష్టిక ఆహారం, వ్యాధుల వ్యాప్తికి గల కారణాలు, నియంత్రణ, నిరోధక చర్యలు, ముందు జాగ్రత్తలు తదితర విషయాల్లో శాస్త్రీయ అవగాహన తప్పనిసరి. పాఠశాల స్థాయి నుంచే ఆరోగ్య పరిరక్షణ చర్యలను పాఠ్యాంశాలుగా పెట్టి అధ్యయనం చేయించడం ద్వారా శాస్త్రీయ అవగాహన చిన్న వయస్సు నుంచే తీసుకురావాలి.దేశంలో పెరిగిపోతున్న అంటువ్యాధులకు మూల కారణం పరిసరాల పరిశుభ్రత. ఇందుకు ప్రజలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేసి మన పరిసరాలను మనమే అపరిశుభ్రం చేసుకుంటున్నాం. కార్పొరేషన్లలో, మున్సిపాలిటీలలో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. సురక్షిత మంచినీరు, పరిసరాల పరిశుభ్రత ద్వారా ఎన్నో అంటువ్యాధుల్ని పూర్తిగా నిరోధించవచ్చు. ఆహారంలోని కల్తీలు ప్రజారోగ్యాన్ని తీవ్రంగా బలహీనపరుస్తున్నాయి. వ్యవసాయంలో రసాయనిక ఎరువులు, పురుగు మందులు, ప్రమాదకర కలుపు నివారణ మందులు భూములను, నీటిని విషపూరితం చేస్తున్నాయి. ప్రజల జీవనశైలిలో చోటుచేసుకున్న మార్పులు మధుమేహం, అధిక రక్తపోటు, క్యాన్సర్లను పెంచేస్తున్నాయి.వైద్య సదుపాయాల విషయానికి వస్తే.. గ్రామీణ ప్రాంతాలలోని సబ్ సెంటర్ల నుంచి జిల్లా స్థాయి ఆసుపత్రులు, వైద్య విద్యాబోధన ఆసుపత్రుల వరకు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయి. వ్యాధి నిర్ధారణ, చికిత్స సదుపాయాలు, వైద్య నిపుణులు, మందుల కొరతతో వైద్యశాలలు సతమతమవుతున్నాయి. ప్రైవేటు ఆసుపత్రులు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండటం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్యానికి వార్షిక బడ్జెట్‌లో కేటాయించే నిధులు కూడా అత్యల్పంగానే ఉంటున్నాయి. నేడు మన దేశంలో వైద్యరంగం ఒక పెద్ద హెల్త్ కేర్ ఇండస్ట్రీగా మారిపోయిన ఫలితంగా ప్రజలకు వైద్యం ఇంకా భారంగా మారిపోయింది. వైద్య రంగాన్ని సేవా రంగంగా గుర్తించడం మానేశాం. నేడు వైద్య, ఆరోగ్య రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలి. వైద్య రంగంలోనూ, అనుబంధ రంగాల్లోనూ పారామెడికల్ స్థాయి నుంచి సూపర్ స్పెషలిస్టుల స్థాయి వరకు వైద్యవిద్యా బోధన కళాశాలలో విద్యా ప్రమాణాలు యుద్ధ ప్రాతిపదికన మెరుగుపరచాలి. వ్యాధుల నిరోధం, నిర్మూలన అంశాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ఆరోగ్య సిబ్బందికి ప్రజల్ని చైతన్యవంతం చేసే విషయ పరిజ్ఞానపు నైపుణ్యాలను పెంచాలి. గ్రామీణ స్థాయి నుంచే మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి. ప్లాస్టిక్ వినియోగం, ఆహారంలో కల్తీలు, ప్రమాదకర పురుగుమందులు, మద్యం, మాదకద్రవ్యాలు, గంజాయి వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలి.

## సామాన్య ప్రజల ఆస్తులకు భద్రతే లక్ష్యం




మొదటిపేజీ తరువాయి - రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయన్న సీఎం వాటిని ఇప్పుడు కూటమి ప్రభుత్వం దారిలో పెడుతూ వస్తుందన్నారు.జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు: గత ప్రభుత్వంలో నాయకులు ప్రజల భూమిపై కన్నేశారని మండిపడ్డారు. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు తెరలేపారని, పట్టా పుస్తకంపైన జగన్ ఫొటో వేసుకున్నారని గుర్తు చేశారు. ఆస్తి మీదైతే- ఫొటో ఆయనది ఉండేదని అన్నారు. గత పాలకులు చేసిన అక్రమాలు, పాపాలు ఇప్పటికీ ఇంకా వెంటాడుతున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. గత పాలకులు చేసిన పనులు చూస్తే మతిపోయిందని, నాటికి 90 శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మీకు భూ హక్కు ఇచ్చే బాధ్యత తీసుకోవాలని అప్పుడే సంకల్పించినట్లు చంద్రబాబు తెలిపారు. 1.12 కోట్ల పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటానన్నారు. 16,816 గ్రామాలు రీ సర్వే చేయాలన్నారు. ఇప్పటికే 21.23 లక్షల కొత్త పాస్ పుస్తకాలు ప్రజలకు ఇచ్చామని తెలిపారు. జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంకా 80 లక్షల పాస్ పుస్తకాలు ఇవ్వాలని చంద్రబాబు వివరించారు.'మీకు ఇచ్చే పాస్ పుస్తకాలను ఎవరూ తారుమారు చేయలేరు. కరెన్సీకి వాడే సాంకేతికతే పట్టాదారు పాస్ పుస్తకాలకు వాడాం. మీ ముందు సర్వే చేయించి రికార్డు చేస్తాం. ఈకేవైసీ చేశాకే పట్టాదారు పాస్ పుస్తకం ఇస్తాం. భూ యజమాని సమక్షంలో మొత్తం ప్రక్రియ నిర్వహిస్తున్నాం. రూపాయి కూడా అవినీతి లేకుండా పాస్ పుస్తకాలు ఇవ్వాలనేది నా ఆలోచన. రికార్డులు ట్యాంపర్ కాకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీ తెచ్చాం. పుస్తకాలపై క్యూఆర్ కోడ్ ఇచ్చాం. మీ భూమి వేరే ఎవరూ రిజిస్ట్రేషన్ చేసుకోకుండా రికార్డులకు డిజిటల్ లాక్ చేసుకునే అవకాశం కల్పించాం. భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపిస్తున్నాం.

## 'మావిగన్' అన్నాడు... ఇంకా నయం 'వాటికన్' అనలేదు



మొదటిపేజీ తరువాయి - వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు సెటైర్ వేశారు. ఏపీ రాజధానిగా జగన్ 'మావిగన్' (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు) కారిడార్‌ను ప్రతిపాదించడంపై ఎద్దేవా చేసిన చంద్రబాబు, "రాజధానిగా వాటికన్‌ను సూచించనందుకు సంతోషం" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతే ఏకైక, శాశ్వత రాజధానిగా ఉంటుందని ఆయన మరోసారి స్పష్టం చేశారు.గురువారం బాపట్ల జిల్లా వేమూరులో జరిగిన ఓ బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లుకు ఎన్డీయే భాగస్వామ్య పక్షాలే కాకుండా మొత్తం 49 పార్టీలు మద్దతిచ్చాయని, కేవలం వైసీపీ మాత్రమే వ్యతిరేకించిందని గుర్తుచేశారు. "గతంలో ఒక నాయకుడిని సైకో అనేవాళ్లం, ఇప్పుడు ఆ పార్టీ మొత్తమే సైకోగా మారింది" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.గతంలో అమరావతి మహిళలను, అసెంబ్లీలో తన భార్యను అవమానించిన వైసీపీ ఇప్పుడు మహిళల గౌరవం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని చంద్రబాబు విమర్శించారు. "ఒక సైకో ప్రవర్తనతో రౌడీ బ్యాచ్ పైశాచిక వాదనలు చేస్తోంది. మహిళలను వేధించారు. పత్రికపై దాడి చేశారు. వీటికి ఆ సైకో పార్టీ ఎలాంటి వివరణ ఇచ్చుకోలేని స్థితిలో ఉంది" అని అన్నారు. అమరావతి అనేది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని, రూ. 2 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారంటూ వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం కలిపిన ప్రాంతమే సీఆర్‌డీఏ (రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ) అనే విషయం తెలియకుండా మాట్లాడుతున్నారని అన్నారు. "విధ్వంసం చేసే వ్యక్తులు స్వేచ్ఛగా తిరిగితే రాష్ట్రంలోని మహిళలకు భద్రత ఎలా ఉంటుంది? అలాంటి వారిని అరెస్టు చేయడానికి నాకు నిమిషం పట్టదు, కానీ చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని హెచ్చరించారు. రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ మొదలైందని, విధ్వంసకర శక్తులను ఐక్యంగా ఓడించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

## జగన్ 'మావిగన్ జోకర్'గా మిగిలారు




మొదటిపేజీ తరువాయి - వైసీపీ అధినేత, తన సోదరుడు జగన్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మూడు రాజధానుల పేరుతో రుషికొండను మింగేసి, సొంతానికి ప్యాలెస్‌లు కట్టుకున్న జగన్.. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా మిగిలిపోయారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ కేవలం వైఎస్సార్ పేరును ఉపయోగించుకున్నారో తప్ప, ఆయన ఆశయాలకు వారసుడు కాలేకపోయారని విమర్శించారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి చేపట్టిన 'ప్రజా ప్రస్థానం' పాదయాత్రకు 23 ఏళ్లు పూర్తయిన సందర్భంగా షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. 2003 ఏప్రిల్ 9న చేవెళ్ల నుంచి ఇచ్చాపురం వరకు వైఎస్సార్ సాగించిన 1457 కిలోమీటర్ల పాదయాత్ర, కాంగ్రెస్‌ను రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి తెచ్చిన ఒక శాశ్వత జ్ఞాపకమని ఆమె గుర్తుచేశారు. ఆనాటి పాదయాత్ర నేటి అభివృద్ధికి నిర్వచనంగా నిలిచిందన్నారు.ఈ సందర్భంగా జగన్ పాలనపై షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. "వైఎస్సార్ ఐడియాలజీ నిజంగా వైసీపీలో ఉంటే, జగన్ గారు సీఎం అయ్యి కూడా జలయజ్ఞాన్ని ఎందుకు పూర్తి చేయలేదు? 'మాట తప్పం మడమ తిప్పం' అనే వైఎస్సార్ నినాదాన్ని వాడుకుంటూ, సంపూర్ణ మద్యపాన నిషేధం అని హామీ ఇచ్చి, కల్తీ మద్యం అమ్ముతూ 'ఓన్లీ క్యాష్' మాఫియా ఎందుకు నడిపారు?" అని నిలదీశారు.వైఎస్సార్ జీవితకాలం వ్యతిరేకించిన బీజేపీకి జగన్ దత్తపుత్రుడిగా ఎలా మారారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా క్రైస్తవ మైనారిటీలపై దాడులు జరుగుతున్నా వైఎస్సార్ వారసుడిగా జగన్ ఎందుకు ఖండించలేదని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు.వైఎస్సార్ హయాంలోనే సంక్షేమానికి అసలైన అర్థం లభించిందని షర్మిల అన్నారు. ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్లు, పావలా వడ్డీ రుణాలు, 108/104 సేవలు వంటి ప్రతి పథకం ప్రజల కన్నీళ్ల నుంచి పుట్టిందేనని కొనియాడారు.వైఎస్సార్ ఐడియాలజీ బతికి ఉంది కేవలం కాంగ్రెస్ పార్టీలోనేనని, ఆయన ఆశయాలు మళ్లీ కాంగ్రెస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. వైఎస్సార్ అభిమానులందరూ హస్తంతో జతకట్టాలని, ఆనాటి సంక్షేమ పాలనను మళ్లీ తీసుకొద్దామని పిలుపునిచ్చారు. "వైఎస్సార్ అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే వైఎస్సార్" అని ఆమె పునరుద్ఘాటించారు.

## బెంగాల్‌లో బీజేపీ అద్భుత విజయం సాధిస్తుంది

మొదటిపేజీ తరువాయి - జరిగిన అన్యాయాలు, కుంభకోణాలపై విచారణ జరిపి, కారకులైన వారిని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. శరణార్థులకు ఆశ్రయమిస్తామని, కానీ చొరబాటుదారులను తరిమికొడతామని స్పష్టం చేశారు.

## తెలంగాణలో భర్తపై కోపంతో భార్యను చెట్టుకు కట్టేసిన గ్రామస్థులు

మొదటిపేజీ తరువాయి - వసంతకుమారి భర్త ప్రభాకర్ ఇటీవల హెచ్‌బీఎం ఫైనాన్స్ పేరుతో గ్రామానికి చెందిన అవుటి సాయవ్వ, చాకలి బాలమణి, భూతాలే వైద్యనాథ్, అవుటి బంద్యప్ప, కోటగిరి రాములు వద్ద డబ్బులు తీసుకుని మోసం చేసి పారిపోయాడు.తాము మోసపోయామని గుర్తించిన గ్రామస్థులు, రెండు రోజుల క్రితం అంగన్వాడీ విధులకు హాజరైన వసంతకుమారిని తాళ్లతో చెట్టుకు కట్టేశారు. జుట్టు కత్తిరించి గాడిదపై ఊరేగిస్తామని హెచ్చరించారు. గ్రామ పెద్దలు జోక్యం చేసుకోవడంతో విడిచిపెట్టారు. తనను చెట్టుకు కట్టేసి అవమానించారంటూ వసంతకుమారి కంగ్టి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో జనగామ ఎమ్మెల్యే

మొదటిపేజీ తరువాయి - 'వికసిత్ భారత్' పేరుతో సైబర్ మోసగాళ్లు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని మోసం చేశారు. ఎమ్మెల్యేకు ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి, తనను తాను తెలంగాణ ఫైనాన్స్ డిపార్టుమెంట్ అడిషనల్ సెక్రటరీ అనంతరామిరెడ్డిగా పరిచయం చేసుకున్నాడు. కేంద్ర ప్రభుత్వ 'వికసిత్ భారత్' పథకం కింద ఒక్కొక్కరికి రూ.10 లక్షల వరకు రుణాలు ఇస్తామని నమ్మబలికాడు.జనగామ నియోజకవర్గంలో 40 మంది అర్హులైన లబ్ధిదారుల జాబితాను పంపించాలని, దరఖాస్తుకు ఈరోజే గడువు ముగుస్తుందని నమ్మించాడు. ఒక్కో దరఖాస్తుకు రూ.2,500 ప్రాసెసింగ్ ఫీజు ఉంటుందని, నలభై మందికి రూ.1 లక్ష వెంటనే పంపిస్తే దరఖాస్తు చేస్తానని చెప్పాడు. నియోజకవర్గంలోని అర్హులకు రుణాలు వస్తే స్వయం ఉపాధి లభిస్తుందనే ఉద్దేశంతో నిందితుడు చెప్పిన నెంబర్‌కు ఎమ్మెల్యే డబ్బులు పంపించారు.లక్ష రూపాయలు పంపించిన తర్వాత అవతలి వ్యక్తి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అనుమానం వచ్చి, ఎమ్మెల్యే ఆరా తీయగా, అది నకిలీ కాల్ అని తెలిసింది. దీంతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఒప్పందం అమలయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదు

మొదటిపేజీ తరువాయి - అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఇరాన్‌తో కుదిరిన ఒప్పందం పూర్తి స్థాయిలో అమలయ్యే వరకు ఆ దేశం చుట్టూ తమ సైనిక బలగాలు మోహరించే ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, బలగాల ఉపసంహరణ ఉండదని తేల్చి చెప్పారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతా 'ట్రూత్ సోషల్'లో ఒక ప్రకటన విడుదల చేశారు.ఒప్పందం షరతులను ఇరాన్ ఉల్లంఘిస్తే, మునుపెన్నడూ చూడని స్థాయిలో ప్రతిస్పందన ఉంటుందని ట్రంప్ హెచ్చరించారు. 'అమెరికాకు చెందిన యుద్ధనౌకలు, విమానాలు, సైనిక సిబ్బంది, ఆయుధ సంపత్తి అన్నీ ఇరాన్ పరిసరాల్లోనే ఉంటాయి. ఒకవేళ ఒప్పందం విఫలమైతే, కాల్పులు మొదలవుతాయి' అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అణు ఆయుధాలు తయారు చేయకూడదని, హర్మూజ్ జలసంధిని సురక్షితంగా, తెరిచి ఉంచాలనేవి ఈ ఒప్పందంలోని ప్రధాన షరతులని ట్రంప్ గుర్తుచేశారు.

## బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నా

మొదటిపేజీ తరువాయి - తాను బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని జగిత్యాల మాజీ ఎమ్మెల్యే, ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జీవన్ రెడ్డి ప్రకటించారు. శేషజీవితంలో కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీతో కలిసి పనిచేస్తే రాష్ట్ర భవిష్యత్తు కోసం కూడా పాటుపడవచ్చని పేర్కొన్నారు.అంతకుముందు, జగిత్యాలలో జీవన్ రెడ్డిని బీర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. హైదరాబాద్ నుంచి జగిత్యాలకు చేరుకున్న కేటీఆర్... జీవన్ రెడ్డితో ఆయన నివాసంలో గంటకు పైగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేటీఆర్ వెంట ఎల్. రమణ, పాడి కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

## సౌదీ కీలక ఆయిల్ పైప్‌లైన్‌పై డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ దాడి




మొదటిపేజీ తరువాయి - అమెరికా, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే ఇరాన్ మళ్లీ తన దూకుడు ప్రదర్శించింది. సౌదీ అరేబియాలోని అత్యంత కీలకమైన ముడి చమురు పైప్‌లైన్‌ను లక్ష్యంగా చేసుకుని డ్రోన్లు, క్షిపణులతో దాడికి పాల్పడింది. ఈ ఘటనతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో ఒక్కసారిగా కలకలం రేగింది.పర్షియన్ గల్ఫ్ నుంచి ఎర్ర సముద్రంలోని యన్‌బు ఓడరేవుకు చమురును రవాణా చేసే ఈ 'ఈస్ట్-వెస్ట్' పైప్‌లైన్ సౌదీకి అత్యంత వ్యూహాత్మకమైనది. సుమారు 1,200 కిలోమీటర్ల పొడవున్న ఈ మార్గం, వివాదాస్పద హర్మూజ్ జలసంధిని దాటకుండా చమురు ఎగుమతి చేసేందుకు సౌదీకి ఉన్న ఏకైక ప్రత్యామ్నాయం. యన్‌బు ప్రాంతంలోని పంపింగ్ స్టేషన్లను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిపినట్లు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ (ఐఆర్ జీసీ) ప్రకటించింది. ఈ ఘటనలో ఒక పంపింగ్ స్టేషన్ వద్ద మంటలు చెలరేగాయి.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణ ప్రకటించి, చమురు సరఫరాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన వెంటనే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. రోజుకు 70 లక్షల బ్యారెళ్ల చమురు రవాణా సామర్థ్యం ఉన్న ఈ పైప్‌లైన్ దెబ్బతినడంతో అంతర్జాతీయంగా చమురు ధరలు మరోసారి ఆకాశాన్నంటే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం సౌదీ ప్రభుత్వ చమురు సంస్థ అరామ్‌కో నష్టాన్ని అంచనా వేస్తోంది. అయితే, నష్టం పరిమితంగానే ఉందని, పైప్‌లైన్ కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోలేదని ప్రాథమికంగా తెలుస్తోంది. ఇరాన్ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని అమెరికా జనరల్ డాన్ కెయిన్ హెచ్చరించారు. ఈ ఘటనను అమెరికా రక్షణ శాఖ నిశితంగా గమనిస్తోంది.

## కేరళలో భారీగా పోలింగ్... మధ్యాహ్నానికే 50 శాతం ఓటింగ్

**కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో భారీగా నమోదవుతున్న పోలింగ్**

**మధ్యాహ్నం 1 గంటకే దాదాపు 50 శాతం ఓటింగ్ పూర్తి**

**80 శాతం మార్క్ దాటి రికార్డు సృష్టిస్తుందని అంచనా**

**గత ఎన్నికలతో పోలిస్తే గణనీయంగా పెరిగిన ఓటింగ్ శాతం**

**భారీ ఓటింగ్‌తో రాజకీయ పార్టీల్లో పెరిగిన ఉత్కంఠ**




కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ హోరాహోరీగా, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతోంది. గురువారం మధ్యాహ్నం 1 గంట సమయానికే రాష్ట్రంలోని 2.71 కోట్ల మంది ఓటర్లలో దాదాపు 50 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో ఈసారి పోలింగ్ శాతం సరికొత్త రికార్డులు సృష్టించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి.సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగియనుండగా, తుది ఓటింగ్ శాతం '80%' మార్కును దాటుతుందా లేదా అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. 1987 తర్వాత కేరళలో పోలింగ్ 80 శాతం దాటలేదు. ఎన్నికల ప్రధానాధికారి రతన్ యు. ఖేల్కర్ ఈసారి 85 శాతం పోలింగ్‌ను లక్ష్యంగా నిర్దేశించారు. 1960లో నమోదైన 85 శాతమే ఇప్పటివరకు ఆ రాష్ట్రంలో ఆల్ టైమ్ రికార్డు.గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఓటింగ్ సరళిలో స్పష్టమైన పెరుగుదల కనిపిస్తోంది. పినరయి విజయన్ తొలిసారి అధికారంలోకి వచ్చిన 2016 ఎన్నికల్లో 77 శాతం, ఆయన రెండోసారి గెలిచిన 2021లో 75 శాతం పోలింగ్ నమోదైంది. అయితే ఈసారి ఉదయం నుంచే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో బారులు తీరారు.సాధారణంగా కేరళలో పోలింగ్ శాతం పెరిగితే ఫలితాలు అనూహ్యంగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తారు. ఈ నేపథ్యంలో పెరిగిన ఓటింగ్ శాతం ఏ పార్టీకి లాభిస్తుందనే దానిపై ప్రధాన పార్టీల్లో టెన్షన్ మొదలైంది. ఓటర్లలో పెరిగిన చైతన్యం, హోరాహోరీగా సాగిన ప్రచారమే ఈ భారీ ఓటింగ్‌కు కారణంగా కనిపిస్తోంది.

## మీడియాపై ఏ పార్టీ దాడి చేసినా నేను ఖండిస్తా: వెంకయ్యనాయుడు

**వార్తల్లో అసత్యాలు ఉంటే శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఉంటుందన్న వెంకయ్య**

**భౌతిక దాడులు మంచి పద్ధతి కాదని వ్యాఖ్య**

**మాతృభాషను మర్చిపోకూడదని హితవు**



మీడియా స్వేచ్ఛ, మాతృభాష ప్రాముఖ్యతపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. చిత్తూరులోని ఎన్పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల స్నాతకోత్సవంలో పాల్గొన్న ఆయన, నూతన వసతి గృహాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఇటీవల మీడియా సంస్థలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఆయన స్పందిస్తూ... వార్తల్లో అసత్యాలు ఉంటే శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉంటుందని, కానీ భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని హితవు పలికారు. పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించే చర్యలను ఏ రాజకీయ పార్టీ చేసినా తాను తీవ్రంగా ఖండిస్తానని స్పష్టం చేశారు.మాతృభాషను మర్చిపోవడం అంటే అమ్మను మర్చిపోవడమేనని, జన్మనిచ్చిన తల్లిని, ఊరిని, దేశాన్ని ఎప్పుడూ గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. సోషల్ మీడియా ఊబిలో పడి సమయాన్ని వృథా చేయవద్దని, చదువుతో పాటు ఆటలకు, యోగాకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాజకీయ వారసత్వానికి తాను వ్యతిరేకినని, అయితే సేవా కార్యక్రమాలు కొనసాగించే కుటుంబాలను ప్రోత్సహిస్తానని వెల్లడించారు. ఆహారపు అలవాట్లను మార్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

## తంగెళ్ళ బీడు లో శ్రీ విజయ గణపతి ఆలయా నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం.



**తిరువూరు,ఏప్రిల్ 09 (వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** తిరువూరు పట్టణం లో గల 16వ వార్డు తంగెళ్ళ బీడు ఎన్టీఆర్ కాలనీ నందు శ్రీ విజయ గణపతి ఆలయా నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హన్ను ఆర్థో ఈ. ఎన్.టీ. హాస్పిటల్ అధినేత శీలం చంద్రశేఖర్ రెడ్డి,శృతి దంపతులు పాల్గొని భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొల్లిపర.సుబ్బారావు, భూమా.సురేష్ ,ఉదారపు. మార్కండేశ్వరరావు ,సోమవరపు. శ్రీనివాసరావు,పులి. రాజశేఖర్ ,ఆలపాటి గంగరాజు, చిత్తులూరి.శశి ,ఎం.రాము మాండేపూడి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు: పట్నం మహేందర్ రెడ్డి

### కూకట్‌పల్లిలో నూతన డిగ్రీ కళాశాల భవనం ప్రారంభం






**వార్తా సంధ్య కూకట్‌పల్లి,:** చదువు ఒక్కటే మనిషి జీవితాన్ని మార్చగలదని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కూకట్‌పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన అదనపు భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ బండి రమేష్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కళాశాలలో మరిన్ని అదనపు గదుల నిర్మాణం కోసం, అలాగే మరో నూతన కళాశాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని, నిధులను త్వరలోనే కేటాయిస్తామని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.అనంతరం విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లను అంగన్‌వాడీ టీచర్లకు విధుల్లో సౌలభ్యం కోసం సెల్‌ఫోన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్ర రాజేశ్వర్ రావుకు నివాళి




**కొత్తగూడెం కార్పొరేషన్, ఏప్రిల్ 09 ( వార్త సంధ్య) :** దేశంలో భూపోరాటాలకు శ్రీకారం చుట్టిన మహోన్నత నాయకుడు చంద్ర రాజేశ్వర్ రావుకు సిపిఐ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా మాట్లాడుతూ--- భూమి పేదలకు దక్కితేనే దేశాభివృద్ధి సాధ్యమని విశ్వసించిన రాజేశ్వర్ రావు తన ఆస్తులను త్యాగం చేసి నిరుపేదల పక్షాన నిలిచారని అన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, మతోన్మాదం దేశానికి ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు విజయవంతం





**భద్రాద్రి జిల్లా బ్యూరో ఏప్రిల్ 09 (వార్త సంధ్య) :** స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాల తన విద్యా సేవలో 25 వ సంవత్సరాలను విజయవంతంగా పూర్తి చేసుకుని వేడుకలను కొత్తగూడెం క్లబ్ లో ఘనంగా నిర్వహించుకుంది ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు గారు హాజరై విద్యారంగంలో చేసిన సేవలను గుర్తు చేశారు అలానే విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగితే విజయాలు తలుపు తడతాయన్నారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నయీమ్ పాషా మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ప్రతి విద్యా సంవత్సరంలో గోల్డ్ మెడల్స్ సాధించడమే కాకుండా క్రీడల్లో నైపుణ్యాన్ని కనబరుస్తున్నారు అని చెప్పారు డైరెక్టర్ శ్రీరాముని చలపతిరావు గారు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించి మారుతున్న సమాజానికి అనుగుణంగా జీవించాలని కోరారు ఈ వేడుకలలో ఆకర్షణీయంగా ఈటీవీ పాడుతా తీయగా ఫేమ్ లక్ష్మీ శ్రావణి శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమం ఆద్యంతం తమ పాటలతో విద్యార్థులు ఉత్సాహపరుస్తూ వేడుకలకు మరింత శోభన తెచ్చారు ప్రసంగాల అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులను ఉత్సాహ పరిచాయి ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ టాపర్స్ కి ముఖ్య అతిథులు చేతులు మీదుగా జ్ఞాపికలను అందజేశారు ఈ కార్యక్రమంలో మరో అతిథి మండవ సుబ్బారావు , వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్ పిడి కాసి మల్ల రమేష్ అధ్యాపకులు భద్రు రఫీ వేణు శ్రీనివాస్ మాధురి భారతి జ్యోతి ప్రగతి జహేద షర్మిల తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవి/ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహణ




**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 09 ( వార్త సంధ్య) :** ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కింద జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ ఆధ్వర్యంలో హెచ్‌ఐవి/ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాత డిపో నుండి కొత్తగూడెం రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ సాగింది. విద్యార్థులు నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. ర్యాలీ అనంతరం జరి గిన సమావేశంలో డా. తుకారాం రాథోడ్ మాట్లాడుతూ హెచ్‌ఐవి, హెపటైటిస్ బి, సి పై అవగాహన అవసరాన్ని వివరించారు. వివాహానికి ముందు హెచ్‌ఐవి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. డి. ప్రసాద్ మాట్లాడుతూ హెచ్‌ఐవి పై ఉన్న వివక్షను తొలగించి యువతలో చైతన్యం పెంపొందించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి..

### ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి...

### అవసరమైన సహకారం మేం అందిస్తాం...

### కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 9 :** సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ



మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను



సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, నందశీ ఫౌండేషన్ నుంచి పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం రైల్వే సమస్యలపై ఎంపీ రఘురాం రెడ్డి చొరవ

### ఢిల్లీలో కీలక భేటీ -- పెండింగ్ పనులకు గ్రీన్ సిగ్నల్ సంకేతాలు



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 09 (వార్త సంధ్య) :** ఉమ్మడి ఖమ్మం జిల్లా రైల్వే సమస్యల పరిష్కారానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ చూపించారు. గురువారం ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ కుమార్ జైన్‌ను కలిసి పెండింగ్‌లో ఉన్న కీలక అంశాలను వివరించారు. సమస్యల పరిష్కారానికి రైల్వే శాఖ నుంచి సానుకూల స్పందన లభించినట్లు ఆయన తెలిపారు. డోర్నకల్--మిర్యాలగూడ, డోర్నకల్--గద్వాల రైల్వే లైన్ల రీ-అలైన్‌మెంట్ మార్చాలని ఎంపీ కోరారు. ప్రత్యామ్నాయంగా వెన్నారం, కురవి, అబ్బాయిపాలెం, మరిపెడ, మోతె మార్గాల్లో కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ మార్గాలపై ఇప్పటికే సర్వే పూర్తయినట్లు ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ ఎదుట రహదారి విస్తరణకు అవసరమైన భూమి సమస్యను కూడా ప్రస్తావించారు. కొత్తగూడెం స్టేషన్ వద్ద 4,556 చ.మీ. రైల్వే భూమి అవసరమని, దీనికి బదులుగా ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద 9,969.5 చ.మీ. ప్రభుత్వ భూమిని రైల్వే శాఖకు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. ఈ మేరకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు దక్షిణ మధ్య రైల్వేకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. రైల్వే లైన్లు, స్టేషన్ల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల పెంపుపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. రైల్వే శాఖ నుంచి సానుకూల సంకేతాలు లభించడంతో, ఉమ్మడి ఖమ్మం జిల్లా పెండింగ్ రైల్వే పనులు త్వరలోనే ముందుకు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఇన్నోమాటిక్స్ రీసెర్చ్ ల్యాబ్‌లో అవగాహన సదస్సు:

## సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై విద్యార్థులకు దిశానిర్దేశం






**వార్తా సంధ్య కూకట్‌పల్లి :**కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఇన్నోమాటిక్స్ రీసెర్చ్ ల్యాబ్‌లో సైబర్ అవేర్నెస్, రోడ్ సేఫ్టీ మరియు నార్కోటిక్ డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 400 మంది విద్యార్థులు హాజరయ్యారు. సదస్సులో పాల్గొన్న కేపీహెచ్‌బీ డీఐ మాట్లాడుతూ.. పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ, యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు.

## ప్రభుత్వ విద్య బలోపేతానికి రాజగోపాల్ రెడ్డి కృషి

### - టాప్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు పెంపు



**మునుగోడు: ఏప్రిల్ -09( వార్త సంధ్య):** మునుగోడు మండలం పులిపలుపుల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు వరుసగా ?15,000, ?10,000, ?7,500 ప్రోత్సాహకాలు అందించామని తెలిపారు. ఈ సంవత్సరం ఆ ప్రోత్సాహకాలను పెంచుతూ ప్రథమ స్థానం -- ?25,000, ద్వితీయ స్థానం -- ?15,000, తృతీయ స్థానం -- ?10,000 అందజేస్తామని ప్రకటించారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తున్నారని అన్నారు. గ్రామస్తులందరూ కలిసి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మునుగోడు అభివృద్ధిని విస్మరించొద్దు.

## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**మునుగోడు: ఏప్రిల్- 09 (వార్త సంధ్య):** మునుగోడు మండల పట్టణ కేంద్రంలోని మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గురువారం నాడు సందర్శించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ పలు అంశాలపై ప్రభుత్వాన్ని విమర్శించారు.ఎన్నికల సమయంలో మునుగోడులో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తామని హామీ ఇచ్చిన రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచినా ఆ హామీని పూర్తిగా విస్మరించారని ఆయన ఆరోపించారు. ప్రజలకు అవసరమైన వైద్య సదుపాయాలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు సౌకర్యాలు కల్పించామని, ప్రస్తుతం ఆ ఆసుపత్రి పరిస్థితి నిర్లక్ష్యంగా మారిందని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి అవసరమైన సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా రైతుల పరిస్థితి కూడా దయనీయంగా మారిందని, ఈరోజు రైతులు పుస్తెల తాడు అమ్ముకోవాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ నిర్లక్ష్యం మరియు రాజగోపాల్ రెడ్డి వైఫల్యమేనని పేర్కొన్నారు.రాజగోపాల్ రెడ్డి తాను పెద్దవాడిగా ఒక మంచి సలహా ఇస్తున్నానని, రాజకీయాలు పక్కన పెట్టి మునుగోడు ప్రాంత అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకోవాలని, ఈ ప్రాంతాన్ని ఎడారిగా మారనీయకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మునుగోడు మండల అధ్యక్షులు మందుల సత్యం, ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్,పార్టీ సర్పంచులు,మండల సంయుక్త కార్యదర్శి మదనబోయిన పరమేష్,నాయకులు నల్గొండ అంజి, ఉప సర్పంచులు,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

## డీకిన్ యూనివర్శిటీ ఐకామ్ (తెలంగాణ ఏ 1 ఇన్నోవేషన్ హబ్) అప్లైడ్ ఏ 1 స్కిల్లింగ్, రీసెర్చ్ ఇన్నోవేషన్‌ను అభివృద్ధి చేయడానికి వ్యూహాత్మక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి






**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 9 :** భారతదేశంఅనువర్తిత కృత్రిమ మేధస్సు ఏ 1 నైపుణ్యం, పరిశోధన మరియు ఆవిష్కరణలలో సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ద్వారా డీకిన్ విశ్వవిద్యాలయం, ఆస్ట్రేలియా తెలంగాణ ప్రభుత్వం ఒక అవగాహన ఒప్పందం ఎం ఓ యుసంతకం చేయడంతో ఒక మైలురాయి భాగస్వామ్యాన్ని అధికారికం చేశాయి. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు



భవిష్యత్ శ్రామికశక్తి అభివృద్ధిలో ప్రపంచ-స్థానిక సహకారాన్ని బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తూ, తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఎమ్ఒయు సంతకం చేయబడింది. డీకిన్ యూనివర్శిటీ ప్రెసిడెంట్ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఇయాన్ మార్టిన్ ఐకామ్ టీఎంవ్యవస్థాపక సీఈఓ ఫణి నాగార్జునతో పాటు రెండు సంస్థల సీనియర్ ప్రతినిధులతో ఒప్పందం కుదిరింది. సరిహద్దు సాంకేతికతలలో ప్రపంచ నాయకత్వం కోసం తెలంగాణ వ్యూహాత్మక దృష్టిని పునరుద్ఘాటిస్తూ, విభాగం ప్రత్యేక కార్యదర్శి భావేష్ మిశ్రా, , ఐఏఎస్ ఇలా అన్నారు: “ఈ భాగస్వామ్యం బాధ్యతాయుతమైన సమగ్రమైన ఏ 1లో లంగరు వేయబడిన భవిష్యత్-సిద్ధమైన ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో తెలంగాణ యొక్క నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ప్రముఖ ప్రపంచ సంస్థలతో సహకరించడం ద్వారా..

## ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమం అమలు




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 9:** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద కీలకమైన "అరైవ్ అలైవ్" కార్యక్రమం అమలు తీరును సమీక్షించేందుకు ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఈరోజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వం అనేక రోడ్డు భద్రతా చర్యలను చురుగ్గా అమలు చేస్తున్నప్పటికీ, రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉందని ప్రధాన కార్యదర్శి ఉద్ఘాటించారు. వాహనాల సంఖ్య వేగంగా పెరగడం, అధిక వేగానికి దారితీసే మెరుగైన రహదారి మౌలిక సదుపాయాలు, తగిన డ్రైవర్ శిక్షణ లేకపోవడం, అతివేగం నిర్లక్ష్యంగా డ్రైవింగ్ ప్రవర్తన దీనికి కారణమని ఆయన అన్నారు. తక్షణ వినూత్నమైన జోక్యాల ఆవశ్యకతను నొక్కిచెప్పిన ప్రధాన కార్యదర్శి, రోడ్డు భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని మరియు ప్రమాదాలను తగ్గించడానికి సృజనాత్మక, స్థానికంగా సంబంధిత పరిష్కారాలను రూపొందించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వారం రోజుల పాటు నిర్వహించే "అలైవ్" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. విస్తృత ప్రచారం సమాజ భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి స్థానిక ప్రజా ప్రతినిధులను చేర్చుకోవడం యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు. 13వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు

## యువత స్వయం ఉపాధి మీద దృష్టి సాదించాలి. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్రెడ్డి




**మునుగోడు,:ఏప్రిల్- 09(వార్త సంధ్య):** మునుగోడు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గోలి ప్రవీణ్ నూతన షాప్‌ను ఈరోజు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా షాప్ యజమాని గోలి ప్రవీణ్ అభినందించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వ్యాపారం అభివృద్ధి చెందుతూ మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.స్థానిక వ్యాపారాలు అభివృద్ధి చెందడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మునుగోడు మండల అధ్యక్షులు మందుల సత్యం,బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచులు నకరకటి మురళి,జంగిలి సాంబయ్య,మరియు ఉప సర్పంచ్లు మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ మండల సంయుక్త కార్యదర్శి పరమేష్ పాల్గొన్నారు.బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఈద శరత్ బాబు,మారగోని అంజయ్య గౌడ్,పూల వెంకన్న, ఓరుగంటి శంకర్ ,నల్గొండ అంజి, అయితగోని విజయ్,ఎడవల్లి సురేష్ ,నాయకులు ఉప్పునూతల శ్రీశైలం,వార్డు నెంబర్లు పందుల రాజేష్, చింతల లోకేష్,గుర్రాల సురేష్,బీసం నరసింహ,సురిగి రవి,నకరికంటి సైదులు,దెందే మల్లేష్, నకరికంటి నరసింహ,ఇరిగి యాదయ్య, మిడిపల్లి లింగయ్య,దాం యాదయ్య, రెవెల్లి సైదులు, దోటి కర్ణాకర్,పందుల సురేష్, సురేందర్ ,సింగం సైదులు,బండారు శ్రీనివాస్ అనంత రాము కొమ్ము రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## "ఇంటింటికి సీపీఐ" ప్రచారంలో భాగంగా విరాళాల సేకరణ



**మునుగోడు ఏప్రిల్ 09(వార్త సంధ్య):** సీపీఐ పార్టీ చేపట్టిన "ఇంటింటికి సీపీఐ" ప్రచార కార్యక్రమంలో భాగంగా మునుగోడు మండలం చొల్లేడు గ్రామంలో పార్టీ నాయకులు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురజ రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు గ్రామంలో ఇంటింటికి వెళ్లి పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యలపై అవగాహన కల్పిస్తూ విరాళాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కదిర లింగయ్య సీపీఐ నాయకులకు విరాళం అందజేసి కార్యక్రమానికి మద్దతు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల పార్టీ కార్యదర్శి చాపల శ్రీనివాస్, మండల కార్యవర్గ సభ్యులు వనం వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శి బైరగొండ వెంకన్న, నాయకులు రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు కూడా కార్యక్రమానికి సహకరించారు.

## 'మావిగన్' బిల్లును అసెంబ్లీలో పెడతానని జగన్ అనడం హాస్యాస్పదం: రఘురామకృష్ణరాజు



ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై వైసీపీ శ్రేణుల దాడులను ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే పద్ధతులు వేరుగా ఉంటాయని, భౌతిక దాడులు చేయడం అమానుషమని ఆయన మండిపడ్డారు. గతంలో టీడీపీ కార్యాలయంపై దాడి చేయడం వల్లే వైసీపీ 175 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిందని, ఇప్పుడు మీడియాపై దాడులు చేయడం వారి పతనానికి పరాకాష్ఠ అని ఎద్దేవా చేశారు. 'మావిగన్' బిల్లును అసెంబ్లీలో పెడతానని జగన్ అనడం హాస్యాస్పదమని, అది ఎప్పటికీ జరగని పని అని తేల్చిచెప్పారు. ప్రజలకు రోజూ సినిమాలు చూపిస్తామంటే చూసేందుకు ఎవరూ ఖాళీగా లేరని ఘాటుగా విమర్శించారు. తనను చిత్రహింసలకు గురిచేసిన వారిని చట్టం విడిచిపెట్టదని, తమిళనాడులోని జయరాజ్-బెన్నిక్స్ కేసు తరహాలోనే ఇక్కడి దోషులకు కూడా శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలోనే సునీల్ కుమార్ అండ్ బ్యాచ్‌కు భయం పట్టుకుందని పేర్కొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య )ఏప్రిల్ 9:** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గురువారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతపై తగిన చర్యలను చేపడుతున్నప్పటికీ, రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉందని ఆయన తెలిపారు. వాహనాల సంఖ్య పెరగడం, అతి వేగంతో డ్రైవింగ్ చేయడమే ఈ ప్రమాదాలకు కారణమని ఆయన పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్లు రోడ్డు భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పరిష్కారాలను కనుగోనాలని ఆయన ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాలను తక్షణమే నిర్వహించి, వారాంతర "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. దీనిలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేసి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈనెల 13 నుంచి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్-అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహించబడుతుందని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి వివిధ కార్యకలాపాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజల ప్రాణాలను రక్షించడానికి, రాష్ట్రవ్యాప్తంగా సురక్షిత రహదారులను ఏర్పాటు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని సిఎస్ పేర్కొన్నారు. రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం సాధారణ



కార్యక్రమం కాదని, ఇది పలు శాఖల సమన్వయంతో కూడిన సమగ్ర చర్య అని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా పాదచారులు , ద్విచక్ర వాహనదారులే బాధితులవుతున్నారని, దీనిపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. గత మూడు నెలల్లో రోడ్డు భద్రత చర్యల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు కూడా తెలిపారు.



కార్యక్రమ షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి:

ఏప్రిల్ 13: గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు.

ఏప్రిల్ 14: అంబేద్కర్ జయంతి సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద రోడ్డు భద్రత ప్రమాణం చేయించడం.

ఏప్రిల్ 15: "చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ డే" -- నాలుగేళ్లకు పైబడిన పిల్లలకు సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు.

ఏప్రిల్ 16: ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు -- హెల్మెట్ , సీట్ బెల్ట్ వినియోగాన్ని ప్రోత్సహించడం, అలాగే సోషల్ మీడియాలో అవగాహన సందేశాలు, ఫోటోలు పంచుకోవడం.

ఏప్రిల్ 17: ప్రమాదాల అనంతరం తక్షణ సహాయం మెరుగుపరచడానికి "గోల్డెన్ అవర్" అత్యవసర స్పందన శిక్షణ కార్యక్రమాలు.

తఏప్రిల్ 18: ట్రాఫిక్ ఉల్లంఘనదారులకు కౌన్సెలింగ్ కార్యక్రమాలు -- ప్రవర్తనా మార్పు, ట్రాఫిక్ నియమాల పాటించడంపై దృష్టి.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు, కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్, సిఐపిఆర్ ప్రియాంక, జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్లు పోలీస్ కమిషనర్లు పాల్గొన్నారు.

## పీసీ సీ అధ్యక్షులు మైనార్టీలకు కేటాయించాలని పిసిసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సయ్యద్ ఫసిహుస్సేన్ కోరారు

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 9 :** ఏపీ గాడ్స్ లో ఆయన పార్టీ ఆఫీసులో మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కొనసాగారని, కావున రాష్ట్రంలో మైనార్టీలు ఎక్కువ శాతం ఉన్నారు పిసిసి ప్రెసిడెంట్ గామైనార్టీలకు అవకాశం ఇవ్వాలని సయ్యద్ ఫసి హుసేన్ కో కోరారు మహేష్ కుమార్ గౌడ్ బీసీ వర్గానికి చెందినవారు ఉన్నారు మరి ముదిరాజ్ వర్గంలో మంత్రులున్నారు గత ఐదు దశాబ్దాలుగా బీసీ వర్గానికి గాని రెడ్డి వర్గానికి గాని అందరూ పిసిసిగా పని చేస్తూ వస్తున్నారు కానీ ఇప్పుడైతే మైనారిటీలకు పిసిసి అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని సయ్యద్ ఫస్సి హుస్సేన్ కోరారు ఎన్నో దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో మైనార్టీలు పనిచేస్తున్నారు ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు పిసిసిగా ఇవ్వలేదు ఇప్పుడైనా అవకాశం ఇవ్వాలని సోనియా గాంధీ ని రాహుల్ గాంధీ గారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విజ్ఞప్తి చేశారు మైనార్టీలు ఎంతో కష్టపడి కాంగ్రెస్ పార్టీకి అండ దండాలు గాఉండి ఎంతో కష్టపడి కాంగ్రెస్ పార్టీనిఅధికారంలో కి తీసుకురావడం జరిగింది మైనార్టీలధీ



కాంగ్రెస్ పార్టీలో పెద్ద పాత్ర ఉంది కావున మైనార్టీలో చాలామంది సీనియర్లు ఉన్నారు మైనార్టీలకు అవకాశం ఇవ్వాలని సయ్యద్ ఫసి హుస్సేన్ టిపిసిసి కోరారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతుంది కావున కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడిన వారికి చైర్మన్లు గాని డైరెక్టర్లు గాని ఇప్పటివరకు నియమించలేదు కష్టపడ్డా కాంగ్రెస్ కరుడు కట్టిన కార్యకర్తలకు న్యాయం జరగలేదు మరి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ జెండా పట్టుకుని రోడ్లపై ధర్నాలు చేస్తూ పోలీసుల లాఠీలు దెబ్బలు తింటూ మరి జైళ్ళకు వెళ్లి వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు ఇంత కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనార్టీలకు పిసిసి పదవి కట్టబెట్టాలని ఆయన కోరారు కార్యకర్తలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు రెండు మూడు దశాబ్దాల నుండి కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయాలని పిసిసి మహేష్ కుమార్ గౌడ్ నీ సయ్యద్ ఫసి హుసేన్ రాష్ట్ర కార్యదర్శి కోరడం జరిగింది.

## అమరావతిలో క్వాంటమ్ హార్డ్‌వేర్ టెస్ట్ బెడ్‌లు

**దేశంలోనే తొలిసారి**

**14న ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు**

**ఎనిమిది నెలల రికార్డు సమయంలో రెండు క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్ ఏర్పాటు**

**భవిష్యత్తులో క్వాంటమ్ కంప్యూటర్లు, విడిభాగాలు రాజధానిలో తయారు చేయాలన్నది లక్ష్యమంటున్న సీఎం**

దేశంలోనే తొలి క్వాంటమ్ హార్డ్‌వేర్ టెస్ట్‌బెడ్‌లతో భవిష్యత్ టెక్నాలజీకి అమరావతి బాటలు వేస్తుంది. ఈ నెల 14న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభమయ్యే ఈ ప్రాజెక్ట్ క్వాంటమ్ యుగానికి నాంది పలకనుంది. అమరావతిని గ్లోబల్ క్వాంటమ్ హబ్‌గా మలిచే దిశగా ఇది చారిత్రక మలుపు కానుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, మేధాటవర్స్‌లోనూ ఏర్పాటు: రాష్ట్ర రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి క్వాంటమ్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యం దిశగా కీలకమైన ముందడుగు పడింది.

దేశంలోనే తొలి క్వాంటమ్ హార్డ్‌వేర్ టెస్ట్ బెడ్‌లు అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, విజయవాడలోని మేధాటవర్స్‌లోనూ ఏర్పాటవుతున్నాయి. భారత్ క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్‌గా వ్యవహరిస్తున్న వీటిని ఈ నెల 14న ప్రపంచ క్వాంటమ్ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిస్తారు. ఈ రెండుచోట్ల దేశీయ పరిజ్ఞానంతో తయారుచేసిన రెండు చిన్న క్వాంటమ్ కంప్యూటర్లను ఏర్పాటు చేస్తున్నారు. క్వాంటమ్ వ్యాలీ ఆలోచన మొగ్గతొడిగాక, ఆ రంగంలో విశేష నైపుణ్యం ఉన్న దేశ, విదేశీ నిపుణులతో స్టార్టప్ కంపెనీగా ఏర్పాటైన క్యూబిట్ ఫోర్స్ సంస్థ ఈ క్వాంటమ్ కంప్యూటర్లను రూపొందించింది.

అమరావతి 1ఎస్: వాటిలో వినియోగించిన కీలకమైన హార్డ్‌వేర్‌ను ప్రముఖ ప్రభుత్వరంగ రక్షణ, శాస్త్రసాంకేతిక పరిశోధన సంస్థలతో పాటు, ప్రైవేటు సంస్థలు తయారు చేశాయి. టీఐఎఫ్ఆర్ ముంబయి, ఐఐఎస్సీ బెంగళూరు, డీఆర్‌డీఓ డీవైఎస్ఎల్ పుణె, ఆంబర్ ఎంటర్‌ప్రైజెస్, క్యూట్ ఎలక్ట్రానిక్స్, దిమిరా సంస్థలు హార్డ్‌వేర్‌ను అందజేశాయి. ఎస్ఆర్ఎంలో క్యూబిట్ ఫోర్స్ సంస్థ స్వయంగా అమరావతి 1ఎస్ పేరుతో కంప్యూటర్ ఏర్పాటు చేస్తుండగా, ఆ సంస్థ తయారుచేసిన మరో కంప్యూటర్‌ను మేధాటవర్స్‌లో క్యూబిటెక్ సంస్థ అమరావతి 1క్యూ పేరుతో ఏర్పాటు చేస్తోంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఆలోచన 2025 ఆగస్టులో మొదలవగా ఎనిమిది నెలల రికార్డు సమయంలో రెండు క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్ ఏర్పాటు కీలక ముందడుగుగా చెప్పవచ్చు.

**అమరావతిలో రిఫరెన్స్ ఫెసిలిటీస్:**

అమరావతిలో పూర్తిస్థాయి క్వాంటమ్ కంప్యూటర్లను, విడిభాగాల్ని తయారుచేసి ఎగుమతి చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. గత ఏడాది సెప్టెంబరు 9న హార్డ్‌వేర్ విడిభాగాల తయారీదారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. క్వాంటమ్ విడిభాగాల టెస్టింగ్, వ్యాలిడేషన్, బెంచ్‌మార్కింగ్, సర్టిఫికేషన్ కోసం రిఫరెన్స్ సదుపాయాలు కావాలని వారు కోరారు. అమరావతిలో రిఫరెన్స్ ఫెసిలిటీస్‌ను కల్పించాలన్న నిర్ణయం అప్పుడే జరిగింది. ఈ సదుపాయాలు రావడంతో అమరావతిలోనే క్వాంటమ్ పరికరాలు తయారుచేసేందుకు దేశంలోని పలు సంస్థలు ముందుకొచ్చే అవకాశం ఉంది.అమరావతి క్వాంటమ్ హార్డ్‌వేర్ హబ్‌గా మారుతుంది.

మన దేశంలో ప్రస్తుతం కొన్ని సంస్థలు క్వాంటమ్ విడిభాగాలు తయారుచేస్తున్నా, ప్రాసెసర్ల వంటివాటిని టెస్టింగ్ కోసం విదేశాలకు పంపాల్సి వస్తోంది. అక్కడ ఆరేడు నెలల సమయం పడుతోంది. అమెరికా వంటి కొన్ని దేశాలైతే వాటి టెస్టింగ్ సదుపాయాల్లో బయటి దేశాలకు అనుమతే ఇవ్వడం




లేదు. అమరావతి రిఫరెన్స్ ఫెసిలిటీస్‌తో క్వాంటమ్ హార్డ్‌వేర్ తయారీ రంగంలో భారత్ పెద్ద ముందడుగు వేస్తుంది.

**నేరుగా క్వాంటమ్ కంప్యూటర్లపై ప్రయోగాలు:**

అమరావతిలో ఏర్పాటుచేస్తున్న రిఫరెన్స్ ఫెసిలిటీస్‌ను కేవలం క్వాంటమ్ హార్డ్‌వేర్ టెస్టింగ్ కోసమే కాకుండా, దేశంలోని పరిశోధకులు, స్టార్టప్ కంపెనీలు, పరిశ్రమలు, యూనివర్సిటీలు, విద్యార్థులు వినియోగించుకోవచ్చు. క్వాంటమ్ టెక్నాలజీని ఇంత వరకు పాఠ్యపుస్తకాల్లో చదివి, సిమ్యులేటర్లపైనే ప్రయోగాలు చేస్తున్న విద్యార్థులు ఇకపై నేరుగా క్వాంటమ్ కంప్యూటర్లపై ప్రయోగాలు చేయవచ్చు. ఎస్ఆర్ఎం, మేధాటవర్స్‌లో ఏర్పాటు చేస్తున్న రిఫరెన్స్ ఫెసిలిటీల్లో 111 క్యూబిట్స్ వరకు క్వాంటమ్ ప్రాసెసర్‌లను పరీక్షించవచ్చు. రాబోయే పదేళ్లలో మిలియన్ క్యూబిట్స్ వరకు టెస్టింగ్ సదుపాయాన్ని అభివృద్ధి చేయాలని క్యూబిట్ ఫోర్స్ లక్ష్యంగా పెట్టుకుంది.

దేశంలోని 6 నగరాలకు చెందిన సంస్థలు తయారుచేసిన క్వాంటమ్ విడిభాగాల్ని అమరావతికి తీసుకొచ్చి వాటిని క్యూబిట్ ఫోర్స్ సంస్థ అసెంబుల్ చేస్తోంది. వాటికి కావలసిన ప్రాసెసర్‌లను టీఐఎఫ్ఆర్ ముంబయి, ఐఐఎస్సీ బెంగళూరు తయారు చేశాయి. పుణెలోని డీఆర్‌డీవో ల్యాబ్ క్వాంటమ్ కంట్రోల్ ఎలక్ట్రానిక్స్‌ను అందజేసింది. ఆంబర్ ఎంటర్‌ప్రైజెస్, క్యూబిట్‌ఫోర్స్ సంస్థలు అత్యంత కీలకమైన డైల్యూషన్ రిఫ్రిజిరేటర్లను తయారుచేశాయి.

క్యూట్ ఎలక్ట్రానిక్స్ సంస్థ ప్రిసిషన్ కరెంట్ అండ్ వోల్టేజ్ సోర్సెస్‌ను అందజేసింది. దిమిరా సంస్థ ఫ్లెక్స్ కేబుళ్లు, క్రయోజెనిక్ వైరింగ్‌ను సమకూర్చింది. సిస్టమ్ ఇంటిగ్రేషన్, అసెంబ్లింగ్, టెస్టింగ్ బాధ్యతలను క్యూబిట్ ఫోర్స్ నిర్వహిస్తోంది.క్వాంటమ్ కంప్యూటర్లలో ప్రాసెసర్లు ఎంత కీలకమో, డైల్యూషన్ క్రయోజెనిక్ రిఫ్రిజిరేటర్లూ అంతే కీలకం. క్వాంటమ్ కంప్యూటర్లలో -273 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను నిర్వహించేందుకు డైల్యూషన్ రిఫ్రిజరేటర్లను వినియోగిస్తారు. వీటిలో హీలియం-3, హీలియం-4 వాయువుల్ని వాడతారు. అమరావతి రిఫరెన్స్ ఫెసిలిటీస్‌లో ఏర్పాటుచేస్తున్న కంప్యూటర్లలో హీలియం-4 వాయువుల్ని వినియోగించారు. దానితో ఉష్ణోగ్రతను -269 నుంచి -272 డిగ్రీల వరకు తగ్గించవచ్చు. హీలియం-3 వాయువు చాలా అరుదుగా దొరుకుతుంది. మన దేశంలోని రక్షణరంగ పరిశోధన సంస్థల దగ్గరే అందుబాటులో ఉంది.

# విజయవాడ ఉగ్రమూలాల కేసులో కొత్తకోణాలు

**మహిళల్ని జిహాదీలుగా మార్చేందుకు 'ఖవాతీన్'**

**'ఖవాతీన్' గ్రూప్ ఇన్‌ఛార్జిగా హైదరాబాద్ యువతి సైదాబేగం**

**సామాజిక మాధ్యమాల ద్వారా యువతకు ఉచ్చు**

**మొత్తం ఆరుగురు విదేశీ హ్యాండర్ల గుర్తింపు**

**భారత్‌లో సైబర్ దాడులకు కుట్ర**



జిహాదీ కార్యకలాపాల్లో మహిళలను భాగస్వాముల్ని చేసేందుకు విదేశీ హ్యాండర్లు సిద్ధమయ్యారు. 'ఖవాతీన్' పేరిట ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి సామాజిక మాధ్యమాల ద్వారా మహిళల్ని ఉచ్చులోకి లాగే ప్రయత్నం చేస్తున్నారు. దీనికి ఇంఛార్జిగా హైదరాబాద్ యువతి సైదాబేగం వ్యవహరిస్తున్నారని విజయవాడ ఉగ్రలింకుల కేసులో ఈ కొత్తకోణాలు బయటపడ్డాయి. యువతను జిహాదీ వైపు మళ్లించడంలో ఆరుగురు విదేశీ హ్యాండ్లర్ల పాత్ర ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ గుర్తించింది.విజయవాడ ఉగ్రమూలాల కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. జిహాదీ కార్యకలాపాల్లో మహిళలను భాగస్వాముల్ని చేసేందుకు విదేశీ హ్యాండ్లర్లు మహిళలతో 'ఖవాతీన్' పేరిట ఏకంగా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. సామాజిక మాధ్యమాల ద్వారా మహిళల్ని ఈ ఉచ్చులోకి లాగేవారని నిర్ధారించారు. ఈ కేసులో పట్టుబడిన హైదరాబాద్‌కు చెందిన సైదాబేగం 'ఖవాతీన్' బాధ్యతలు చూసేవారని గుర్తించారు. ఆమెకు పాకిస్థాన్, జమ్మూకశ్మీర్‌లోని జిహాదీలతో సంబంధాలున్నాయని రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ దర్యాప్తులో తేలింది. భారత్‌లో ఇస్లామిక్ రాజ్య స్థాపనే లక్ష్యంగా యువతను జిహాద్ వైపు మళ్లించిన వారిలో అల్ హకీం షకూర్ కాకుండా మరో ఐదుగురు విదేశీ హ్యాండ్లర్లు ఉన్నట్లు గుర్తించారు.40కి పైగా ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలు: పాకిస్థాన్, బంగ్లాదేశ్, యూఏఈ, అఫ్గానిస్థాన్, సిరియా దేశాలకు చెందిన మహమ్మద్ హుజైఫా, నింజా, హేంరోక్సీ, అబూ మహరీబ్, అబూ బలూచీలు హ్యాండ్లర్లుగా వ్యవహరించినట్లు వెల్లడైంది. వీరంతా నిషేధిత ఉగ్రవాద సంస్థలైన ఐసిస్, అల్‌ఖైదా ఇన్ ఇండియన్ సబ్‌కాంటినెంట్ ఏక్యూఐఎస్ తరఫున పని చేస్తున్నట్లు తేలింది. వీరు సామాజిక మాధ్యమాల్లో జిహాద్ వీడియోలను పోస్టు చేస్తూ వాటిపట్ల ఆకర్షితులయ్యే యువతను ప్రేరేపించి ఉగ్రవాదులుగా మారుస్తున్నట్లు నిర్ధారణైంది. ఈ క్రమంలోనే విజయవాడకు చెందిన మహమ్మద్ రహమతుల్లా షరీఫ్ సహా మిగతా నిందితులంతా కలిసి 40కి పైగా ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల ద్వారా పాకిస్థాన్, అఫ్గానిస్థాన్, సిరియాల్లోని విదేశీ హ్యాండ్లర్లతో నిత్యం సంప్రదింపులు కొనసాగిస్తున్నట్లు వెలుగుచూసింది.జిహాద్ కోసం యువతను పంపించటం హిజ్రాత్, జిహాద్ ద్వారా భారత్‌లో ఇస్లామిక్ రాజ్యం ఏర్పాటు 'ఖిలాఫత్' కోసం విదేశీ హ్యాండ్లర్లతో కలిసి నిందితులు పనిచేస్తున్నట్లు తేలింది. అందులోభాగంగా 'బెనెక్స్ కామ్' పేరిట ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్‌ల్లో గ్రూపులు ఏర్పాటుచేసి వాటిలో ఉగ్రవాద శిక్షణపై తరచూ చర్చించుకునేవారని గుర్తించారు. ఆ గ్రూపులో సభ్యులుగా ఉన్న వారితో సహా మరికొందర్ని ఉగ్రవాద శిక్షణలో చేరాలని విదేశీ హ్యాండ్లర్లు ప్రేరేపించినట్లు గుర్తించారు. విదేశాల్లోని మదర్సాల్లో ఇప్పటికే కొంతమంది యువకులు జిహాదీ శిక్షణ పొందుతున్నారంటూ ఆ వీడియోలను గ్రూపుల్లో పోస్టు చేసేవారని తేలింది.విధ్వంసం నేర్పిస్తారు: బ్లాక్ పౌడర్, ఐఈడీల తయారీకి సంబంధించిన వీడియోలు, ఫార్ములా డాక్యుమెంట్లు, వాటితో పేలుళ్లు, విధ్వంసం ఎలా సృష్టించాలి అనే అంశాలపై పాకిస్థాన్ హ్యాండ్లర్లు ఈ గ్రూపుల్లో ఎప్పటికప్పుడు పోస్టు చేసినట్లు తేలింది. వీటితో పాటు ఆయుధాల వినియోగం, స్నిఫర్ రైఫిల్స్ వాడకం తదితర అంశాలపై ఈ గ్రూపులోనే శిక్షణ అందించేవారని గుర్తించారు. ఈ గ్రూపులోని మరికొందరు సభ్యులు భారత్ త్వరలో ఇస్లామిక్ రాజ్యంగా మారుతుందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేసేవారని తేలింది. బైక్‌లపై ఇస్లామిక్ స్టేట్ జెండాలు కట్టుకుని తిరిగినట్లు గుర్తించారు.భారత ప్రభుత్వ కీలక సంస్థలపై సైబర్ దాడులు చేయాలని, అధికారిక వెబ్‌సైట్లు, ఇతర సమాచారాన్ని హ్యాక్ చేయాలని విదేశీ హ్యాండ్లర్లు బెనెక్స్ కామ్ గ్రూపు సభ్యులకు చెప్పేవారని నిర్ధారించారు. సైబర్ దాడులు ఎలా చేయాలో శిక్షణ ఇచ్చేవారని డబ్బులూ పంపించేవారని గుర్తించారు. అవి ఎవరి ద్వారా, ఎలా చేరాయనేదానిపై ఇప్పుడు కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ దర్యాప్తు చేస్తోంది. విజయవాడ ఉగ్రమూలాల కేసు విస్తృతి, తీవ్రత దృష్ట్యా దీన్ని జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ కు అప్పగించాలని నిర్ణయించారు. కేసును ఆ సంస్థకు రెండు, మూడు రోజుల్లో బదలాయించనున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు కొత్త కష్టాలు!

**ఇటుక ధరలు పెరగడంతో తప్పని తిప్పలు**

**పెరిగిన భవన నిర్మాణ సామాగ్రి ధరలతో పేదలపై ధరాభారం**

**ఇటుక ధరలు అమాంతం పెరగడంతో బెంబేలెత్తిపోతున్న ఇళ్ల పథకం లబ్ధిదారులు**

**ఇలా అయితే ఇల్లు కట్టేదెలా అని వాపోతున్న వైనం**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇటుకల కొరత సమస్య తీవ్రంగా వేధిస్తుంది. ఇటుకల ధరలు ఒక్కసారిగా పెరగడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి ఇటుకలు తీసుకురావాల్సి వస్తుండటం వల్ల ధరల భారం పెరిగింది. ఈ పరిస్థితి వల్ల పలు గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సామగ్రి ధరలు భారీగా పెరగడం వాటికి అనుగుణంగానే ఇటుకల ధరలు పెరగడంతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

**పెరిగిన ధరతో :** ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభ దశలో 2,000 ఇటుక ధర రూ.14వేలు ఉండగా, ప్రస్తుతం రూ.19,500 వరకు చేరుకుంది. ఒక్కో ఇంటి నిర్మాణానికి 18వేల వరకు ఇటుకల అవసరం పడుతుంది. పల్లె ప్రాంతాల్లో ఎర్ర ఇటుకలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి నిర్మాణాలు చేపడతారు. అవి కొరత ఉన్న సమయాల్లో మాత్రమే సిమెంటు బ్రిక్స్‌ను వినియోగిస్తారు. స్థానికంగా ఇటుకలు అందుబాటులో లేకపోవడం లబ్ధిదారులు సుదూర ప్రాంతాలకు వెళ్లి ఇటుకలను కొనుగోలు చేస్తున్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణం మొత్తానికి కేవలం ఇటుకలకు అయ్యే ఖర్చే రూ.1.75 లక్షల వరకు వస్తుంది. ఈ పరిస్థితి వల్ల పేద లబ్ధిదారులు ఇటుకలకు బదులు సిమెంటు బ్రిక్స్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక్కో బ్రిక్ ధర గతంలో రూ.25 ఉండగా ప్రస్తుతం రూ.35 వరకు పెంచారు. ఇవి కూడా స్థానికంగా లభించకపోవడంతో దూరప్రాంతమైనా వెళ్లి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రవాణా ఖర్చులు, ఇంధన ధరల పెరుగిన కారణంగా ఈ ధరలు పెంచినట్లుగా వ్యాపారులు చెబుతుండటం గమనార్హం.

**ఇటుకల కొరతకు కారణాలివే :** స్థానికంగా ఇటుకలు తయారు చేసే బట్టీల సంఖ్య తగ్గడం, కూలీల కొరత, నాణ్యమైన మట్టి లభించకపోవడం, ఇతర కారణాలతో ఇటుకలకు కొరత ఏర్పడింది. ఖమ్మం జిల్లాలో ఐదు నియోజకవర్గాలకు 15700 ఇళ్లు కేటాయించగా 9200 ఇళ్లకు స్లాబ్‌లు పూర్తవగా, మిగతా ఇళ్లు పలు దశల్లో ఉన్నాయి. ఇటుకల ఉత్పత్తికి నాణ్యమైన మట్టి అవసరం ఉండగా ఖమ్మం జిల్లాలోని పలు మండలాల్లో ఈ మట్టి లభ్యత తక్కువగా ఉంది. మరోవైపు ఈ పనిచేసేందుకు కూలీలు స్థానికంగా దొరకడం లేదు.ఇతర ప్రాంతాల నుంచి తీసుకువస్తే వారు ఎక్కువ రోజులు ఉండకపోవడం, వారి పనివేతనం అధికంగా ఉండటంతో ఇటుకల బట్టి నిర్వాహకులు చేతులేత్తేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ఇటుకల కొరత ఏర్పడి బయట ప్రాంతాల నుంచి రవాణా చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రభుత్వం అందిస్తున్న సాయంతో పోల్చితే ప్రస్తుతం ఇంటి నిర్మాణ సామగ్రి విలువ రెండింతల పెరిగాయి. దీంతో ఇళ్ల పథకం లబ్ధిదారులు అదనంగా అప్పులను తీసుకొచ్చి ఇంటి నిర్మాణం పూర్తిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**తుదిదశ పనులు చేయకున్నా ఆఖరి బిల్లులు మంజూరు :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా స్లాబ్ దశ దాటినా, ప్లాస్టరింగ్, వైరింగ్ తదితర తుది దశ పనులు చేయలేకపోతున్నటువంటి లబ్ధిదారులకు ఓ వెసులుబాటును కల్పిస్తూ ప్రభుత్వం కొద్దిరోజుల క్రితం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రూల్స్ ప్రకారం ఇంటి నిర్మాణంలో కప్పు వరకు పూర్తయినా, బయట లోపల గోడలకు ప్లాస్టరింగ్, కరెంటు అవసరాలకు వైరింగ్, గచ్చు, గోడలకు సున్నం, కలర్స్ ఇలా పలురకాల పనులన్నీ పూర్తి చేసినట్లు ధ్రువీకరించిన తర్వాత పూర్తయిన దశ ఫొటోలను తీసి అప్‌లోడ్ చేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో లబ్ధిదారుల ఇబ్బందులను గమనించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సడలింపు ఇచ్చింది.

# చోరీ కేసులో కోర్టుకు వెళ్లి వస్తూ దొంగతనం

**రూ.14 లక్షలు కొట్టేసిన గజదొంగ**

**చౌటుప్పల్‌లో తాళం వేసిన ఇంట్లో రూ.14.20 లక్షల దొంగతనం**

**దుస్తుల వ్యాపారి ముసుగులో ఉన్న గజదొంగ అరెస్టు**

**కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించిన చౌటుప్పల్ పోలీసులు**



అతడు ఒక గజదొంగ. తాళం వేసిన ఇల్లు కనిపిస్తే చాలు క్షణాల్లో దోచేస్తాడు. ఇప్పటి వరకు అతను 62 చోరీలు చేసినట్లు రికార్డులున్నాయి. ఒక్క ఖమ్మం జిల్లాలోనే ఆ దొంగపై ఏకంగా 20 కేసులు నమోదు అయ్యాయి. దొంగతనం కేసులో ఖమ్మం జిల్లా కోర్టుకు హాజరై తిరిగి హైదరాబాద్‌కు వస్తూ మార్గమధ్యంలో చౌటుప్పల్‌లో తాళం వేసిన ఇంట్లో చోరీ చేశాడు. అక్కడ రూ.14.20 లక్షల నగదును అపహరించాడు.ఇలాంటి గజ దొంగను యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ పోలీసులు కనిపెట్టి బుధవారం కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ పటోళ్ల మధుసూధన్ రెడ్డి ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

**తాళం వేసిన ఇంట్లో చొరబడి :** ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా వేటపాలెంకు చెందిన మిక్కిలి శ్యామ్ రిచర్డ్ అలియాస్ వంశీకృష్ణ (43) అనే వ్యక్తి హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ రాక్ టౌన్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆన్‌లైన్‌లో రకరకాల దుస్తులను విక్రయిస్తుంటాడు. అధిక ఆదాయం కోసం తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు మరిగాడు. గత ఫిబ్రవరి 21న చౌటుప్పల్‌కు చెందిన లింగంపల్లి నర్సింహ అనే వ్యక్తి తన ఇంటికి తాళం వేసి భార్యతో కలిసి హైదరాబాద్‌లో ఇంటర్ చదువుతున్న కుమార్తె వద్దకు వెళ్లాడు. అదే రోజు రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి వచ్చే సరికి తాళం పగులగొట్టి ఉండటంతో తీవ్రమైన ఆందోళనకు గురయ్యారు. బీరువాలో రూ.14.20 లక్షల నగదును దొంగ అపహరించినట్లు గుర్తించిన బాధితుడు, వెంటనే చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

**వాహనాల నంబర్ల ఆధారంగా పరిశీలించి :** ఈ కేసులో మొదట పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో పెద్ద సవాల్‌గా మారింది. అయినా కూడా ఛాలెంజ్‌గా తీసుకొని ఛేదించారు. రాత్రి సమయంలోనే చోరీ జరిగినట్లు గుర్తించిన పోలీసులు, ఆ సమయంలో కాలనీలో, ఇంటి పక్క నుంచి వెళ్లే వాహనాలను గుర్తించి ఒక్కో వాహనదారుడి గురించి వివరాలను ఆరా తీశారు. కారు నంబరు ఆధారంగా హైదరాబాద్‌లో సెల్ఫ్ డ్రైవ్‌కు కారు కిరాయికి తీసుకున్న వ్యక్తి చోరీ చేసినట్లు పోలీసులకు తెలిసింది. కారు యజమాని ద్వారా అద్దెకు తీసుకున్న వ్యక్తి శ్యామ్ రిచర్డ్ అని కనిపెట్టేశారు.

**ఇటీవల పట్టుబడ్డ నిందితుడు :** అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టగా విజయవాడ హైవేపై ధర్మోజిగూడెం వద్ద నిందితుడు ఇటీవల పట్టుబడ్డాడు. అదుపులోకి తీసుకొని విచారణ చేయగా, వంశీకృష్ణ నేరం అంగీకరించాడు. నిందితుడి నుంచి రూ.7 లక్షల నగదు, సెల్ఫ్ డ్రైవ్ కారు, నాలుగు విలువైన మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, కెమెరా, మూడు ఇనుప రాడ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చోరీ చేసిన నగదులో రూ.2.28 లక్షలను నిందితుడు తన బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేశాడు. మిగతా నగదును గోవాకు వెళ్లి క్యాసినోలో ఖర్చు చేసినట్లు అంగీకరించాడు. భువనగిరి ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ కేసును ఛేదించిన పోలీస్ ఇన్‌స్పెక్టర్ మన్మథ కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ బాబు, ఎస్సైలు కనకటి యాదగిరి, వనం సైదులు, కుమార స్వామి, పోలీసు సిబ్బందికి డిప్యూటీ సూపరింటిండెంట్ నగదు రివార్డులను అందజేశారు.తెలంగాణలో ఈ దొంగతనాల కేసులు పోలీసులకు పెను సవాలుగా మారుతున్నాయి. ఎక్కడి నుంచో వచ్చి చోరీ చేసి తప్పించుకుని తిరుగుతున్నారు. ఇందులో నగదు, బంగారం, వాహనాలు తదితర వస్తువులు ఉంటున్నాయి. ఈ రోజుల్లో పోలీసులు చోరీ కేసుల్లో ఎక్కువగా సీసీ కెమెరాలపై ఆధారపడాల్సి వస్తుంది. దీంతో కేసులను త్వరగా ఛేధించే వీలుంటుంది.

## 12 నిమిషాల్లో మొత్తం ఖాళీ - కాశీబుగ్గ బంగారం చోరీ కేసులో విస్తుపోయే విషయాలు

**దోపిడి ఘటనలో మొత్తం ఎనిమిది మంది నిందితులు**

**చోరీ ప్రాంతంలో కారు, నాలుగు ద్విచక్ర వాహనాలు**

**అంతర్రాష్ట్ర దొంగల ముఠాగా అనుమానం**




శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో భారీగా బంగారం చోరీ ఘటన కలకలం రేపడంతో పాటు అంతర్రాష్ట్ర ముఠా కార్యకలాపాలు, భద్రతా వైఫల్యాలను మరోసారి బయటపెట్టింది. పలాస-కాశీబుగ్గ పట్టణాలకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలతో సంబంధాలు ఉన్నాయి. వాణిజ్య, వ్యాపార పరమైన పనులకు అనేక మంది ఇతర రాష్ట్రాల నుంచి కాశీబుగ్గ ప్రాంతానికి వస్తూ ఉంటారు. ఇదే దొంగలకు అదనుగా మారింది. వీరంతా కొన్ని రోజుల తరబడి ఇక్కడే మకాం వేసి ఉత్తరాంధ్ర జిల్లాల్లో దోపిడీ నేరాలకు పాల్పడుతున్నారు.పలాస-కాశీబుగ్గ పట్టణంలో మారణాయుధాల వినియోగం, తుపాకుల సంస్కృతి, సుపారీ హత్యలు సర్వసాధారణమైపోయాయి. నేరాలు, దోపిడీల తర్వాత వారికి దొరికిన వాటిని నిందితులు వాటాలు పంచుకుని ఇక్కడి నుంచి రోడ్డు లేదా రైలు మార్గంలో స్వస్థలాలైన పశ్చిమ బెంగాల్, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్‌లకు తిరిగి వెళ్లిపోతారు. అంతవరకు మాత్రం ప్రైవేటు లాడ్జిల్లో నిందితులు తలదాచుకుంటారు.మంగళవారం(7-04-26) జరిగిన దోపిడీ ఘటనలో మొత్తం ఎనిమిది మంది పాల్గొనగా వారిని అక్కడి నుంచి బయటకు పంపించేందుకు మరో నలుగురు వారికి భాగస్వాములైనట్లు విచారణలో తెలిసింది. మంకినమ్మ గుడి సెంటర్ సమీపంలో ఉదయం 11 గంటలకు గుర్తుతెలియని ఒక కారు, నాలుగు ద్విచక్ర వాహనాలు వచ్చి ఆగినట్లు సమాచారం. చోరుల వయసు దాదాపు 25 నుంచి 40 ఏళ్ల మధ్య ఉంటుందని తెలిసింది.ఆ ప్రాంతంలో ఉన్న సీసీ ఫుటేజీ పరిశీలిస్తే ముఖానికి మాస్కులు, చేతిలో శిరస్త్రాణం ఉన్న ఆరుగురు దుండగులు శ్రీవెంకటేశ్వర జ్యువెలర్స్ దుకాణం పరిసరాల్లో మధ్యాహ్నం 12:36 గంటలకు తిరుగుతూ కనిపించారు. ఇద్దరు వ్యక్తులు కూడా ద్విచక్ర వాహనాల్లో అదే రోడ్డులో తిరిగారు.వేర్వేరు మార్గాల్లో పరారీ : దుండగులు 12.37 నిమిషాలకు నగలు దుకాణంలోకి ప్రవేశించారు. దొరికిన బంగారమంతా కొల్లగొట్టి అక్కడి నుంచి 12.49 నిమిషాలకు తిరిగి వెళ్లి పోయారు. 12 నిమిషాల వ్యవధిలో అక్కడ ఉన్న మొత్తాన్ని ఊడ్చేశారు. అనంతరం నలుగురు మంకెనమ్మ గుడి వైపు వెళ్లగా మరో ముగ్గురు మాత్రం అక్కడే నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలపై వేర్వేరుగా పరారయ్యారు. వాహనాలకు మాత్రం నంబరు ప్లేట్లు లేకుండా జాగ్రత్త పడ్డారు. నేరం చేసిన వారిలో నలుగురు మాత్రమే పాత జాతీయ రహదారిపైకి చేరారు. మిగిలిన వారు కోసంగిపురం, పట్టణంలోని సంత మార్గాల్లో వేరేచోటికి పారిపోయి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.చోరీలో పాల్గొన్న వారిలో ఒకరు స్పష్టంగా తెలుగులో మాట్లాడలేదు అని బాధితులు వెల్లడించారు. మిగిలిన వారంతా బెంగాలీ, ఒడిశా, హిందీ తరహా భాషలో మాట్లాడారని, వారి మాటలు అర్థం కావడం లేదని బాధితులు పోలీసులకు వివరించారు. నేరానికి ముందే ఆ ప్రాంతమంతా రెక్కీ నిర్వహించి ఉంటారని నిర్ధారించిన పోలీసులు మూడు రోజుల ముందునుంచి వారి రాకపోకలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో దర్యాప్తు సాగిస్తున్నారు.

## రాష్ట్రంలో పెరిగిన ఎండలు - వడదెబ్బతో ముగ్గురు మృతి

**ఈ జాగ్రత్తలు అస్సలు మరవకండి**

**తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రత**

**రాష్ట్రవ్యాప్తంగా ముగ్గురు మృతి**

**వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు**



తెలంగాణలో ఎండల తీవ్రత కారణంగా వడదెబ్బకు గురై రాష్ట్రంలో వేరు వేరు జిల్లాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన యాసారపు యాకయ్య (55) రోజువారీ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆ క్రమంలోనే మంగళవారం పనులకు వెళ్లగా, వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు స్థానికంగా చికిత్స చేయించారు. బుధవారం పరిస్థితి మరింత విషమంగా ఉండటంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృత్యువాతపడ్డాడు.జగిత్యాల జిల్లా ధర్మపురి పరిధి రామయ్యపల్లెకు చెందిన స్వామి (50) బుధవారం మధ్యాహ్నం స్థానికంగా జరిగిన గృహ ప్రవేశ కార్యక్రమానికి వెళ్లారు. అక్కడ ఎండ తీవ్రతకు తట్టుకోలేక వేడుక సమీపంలో ఒక్కసారిగా కుప్పకూలారు. అనంతరం ప్రాథమిక చికిత్స జరిపి ఆసుపత్రికి తీసుకెళ్లగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పోచారం సమీపంలోని జీడిమెట్లలోని పెట్రోల్ బంక్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి (సుమారు 45 ఏళ్లు) అపస్మారక స్థితిలో ఉన్నారని స్థానికులు 108కు సమాచారం ఇచ్చారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు అంబులెన్స్ సిబ్బంది వెల్లడించారు. వడదెబ్బ తగిలి ఉంటుందని తెలిపారు.

**వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు :**

వడ దెబ్బ నివారణకు జాగ్రత్తలు పాటించాలని ప్రకృతి విపత్తుల నిర్వహణ విభాగం సూచనలు ఇస్తోంది.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల మధ్య వీలైనంత వరకు ఎండ నుంచి దూరంగా ఉండటం మంచిది.తగినంత నీళ్లు లేదా జ్యూసులు లాంటివి ఎక్కువగా తీసుకోవాలి. శరీర ఉష్ణోగ్రత ఒక్కసారిగా 104 డిగ్రీల ఫారెన్‌హీట్ (40 డిగ్రీలకు చేరితే) వడదెబ్బ సోకినట్లుగా గుర్తించి వెంటనే హాస్పిటల్‌కు తరలించాలి. పరిశ్రమలు, సంస్థల్లో పని చేసే కార్మికులకు రొటేషన్ పద్ధతిని అమలు చేయాలి. పట్టణ ప్రాంతాల్లో కూల్ వార్డులు ఏర్పాటు చేసి, వడ దెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలి.కార్మికులు మధ్యాహ్నం గంట లేదా రెండు గంటల పాటు నీడపట్టున విశ్రాంతి తీసుకోవడం ముఖ్యం.వడదెబ్బ కారణంగా మృతి చెందితే ప్రభుత్వం పరిహారం అందిస్తుంది. దీనిని ఇటీవల రూ.50 వేల నుంచి రూ.4 లక్షలకు పెంచింది. మండల స్థాయిలోని రెవెన్యూ, పోలీసు, వైద్య శాఖల అధికారులతో కూడిన త్రిసభ్య కమిటీ వడదెబ్బ మరణాలను నిర్ధారిస్తుంది.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి :**

ఎండలో తప్పనిసరై బయటికి వెళ్లాలంటే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు ధరించండి.
తెల్లని నూలు వస్త్రాలు ధరించడం ఉత్తమం.
కూల్ డ్రింక్స్, మత్తు పానీయాల జోలికి వెళ్లకూడదు.
నీరు, ఇతర ద్రవ పదార్థాలు ఎక్కువ తీసుకోవాలి.
వడదెబ్బ సోకిన వారికి 15 నిమిషాలకు ఒకసారి కోల్డ్ స్పాంజింగ్ చేయాలి. చికిత్స చేయించాలి.

"ఎండాకాలంలో అలసత్వం ప్రదర్శించడం తగదు. వడ దెబ్బ బారిన పడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యవసాయ కూలీలతో పాటు వృద్ధులు, పిల్లలు, వాహనదారులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. ఇలాంటి వడ దెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే మీ సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలి.

**ఎండాకాలంలో వ్యాధుల ముప్పు :** ఎండలో ఎక్కువగా తిరగడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. శరీరం పొడి బారడం, చెమటలు పట్టడం, ఎర్రగా మారడం, దురదలు, తలనొప్పి, వాంతులు, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రథమ చికిత్స తీసుకొని వైద్యులను సంప్రదించాలి. కొందరికి బీపీ, షుగర్ పెరగడంతో పాటు, గుండె జబ్బులు, పక్షవాతం, కడుపునొప్పి, మూత్ర పిండాల్లో సమస్యలు, చర్మ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది.

# 2వ తేదీన జన్మించిన వారి జీవితం ఎలా ఉంటుందో తెలుసావారి క్యారెక్టర్ ఇదేనంట!





న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం.

1 / 5

సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు. సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు.




2 / 5

అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు. అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు.

3 / 5

అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట. అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట.

4 / 5

రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలులుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట. రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలులుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట.

# కిడ్నీ ఫెయిల్యూర్ వార్నింగ్స్ - లక్షణాలు ఎలా ఉంటాయో తెలుసా

## కిడ్నీ వ్యాధి లక్షణాలేంటి

## డాక్టర్‌ను ఎప్పుడు సంప్రదించాలంటే

రక్తం నుంచి వ్యర్థపదార్థాలను తొలగించడంతో పాటు శరీరంలోని ద్రవాలను సమతుల్యంగా ఉంచడంలో కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయి. అలాంటి కిడ్నీలు ఫెయిల్యూర్ కావడం వల్ల రోగాల బారిన పడడంతో పాటు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉందంటున్నారు నిపుణులు. అయితే, కిడ్నీ సమస్యను ముందుగానే గుర్తించడం వల్ల మరణం నుంచి తప్పించుకోవచ్చని సూచిస్తున్నారు. ఈ క్రమంలో కిడ్ని వ్యాధిని సూచించే హెచ్చరిక సంకేతాల గురించి ఇప్పుడు తెలుసుకుందాంకిడ్నీ వ్యాధిని సైలెంట్ కిల్లర్ అని పిలుస్తారు. ముఖ్యంగా, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి అయితే ఎటువంటి హెచ్చరిక సంకేతాలు లేకుండా కిడ్నీలను దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీని ప్రారంభ సంకేతాలు సాధారణంగా ఉండటం వల్ల, వ్యాధి తీవ్రమై డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి అవసరమయ్యే వరకు చాలా మందికి తమకు ఈ సమస్య ఉన్నట్లు తెలియదట. ఈ క్రమంలో డయాబెటిస్, రక్తపోటు, జీవనశైలికి సంబంధించిన వ్యాధులు పెరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా కిడ్నీల సమస్యల భారం వేగంగా పెరుగుతోందని పలు పరిశోధనల్లో వెల్లడైంది. దీనిని ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యమంటున్నారు. అందుకు, క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు.రాత్రి సమయంలో తరచూ మూత్రవిసర్జన : కిడ్నీ వ్యాధికి సంబంధించిన ప్రారంభ సంకేతాల్లో తరచూ మూత్ర విసర్జనకు వెళ్లడం ఒకటని అష్ట్రం.బని పేర్కొంది. ముఖ్యంగా, రాత్రిపూట మూత్ర విసర్జన చేయడానికి చాలాసార్లు మేల్కొంటునట్లయితే అది కిడ్నీ వ్యాధి లక్షణం కావచ్చనని నిపుణులు చెబుతున్నారు. మూత్రపిండాల్లోని ఫిల్టర్లు దెబ్బతిన్నప్పుడు, మూత్రవిసర్జన చేయాలనే కోరిక పెరుగుతుందంటున్నారు. మరి ముఖ్యంగా, రాత్రిపూట ఎక్కువసార్లు నిద్రలేవాల్సి వస్తుందని వివరిస్తున్నారు.



**పాదాలు లేదా కాళ్లలో వాపు :** మూత్రపిండాల వైఫల్య లక్షణాల్లో చేతులు, చీలమండలు లేదా ముఖం చుట్టూ వాపు వస్తుందని ఎశ్రీవజవశ్రీఖఅఎశ్రీఅఅఖ పేర్కొంది. కిడ్నీలు సరిగ్గా పనిచేయనప్పుడు అవి అదనపు సోడియం ద్రవాన్ని, నీరును ఫిల్టర్ చేయలేవని నిపుణులు చెబుతున్నారు. ఇది క్రమంగా ద్రవ నిలుపుదలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. ఫలితంగా, పాదాలు లేదా కాళ్లలో వాపు వస్తుందని వివరిస్తున్నారు. ముఖ్యంగా, దిగువ భాగాల్లో బూట్లు లేదా సాక్స్ వేసుకునే ప్రదేశంలో సాధారణంగా కంటే గట్టిగా ఉన్నట్లు మీకు అనిపిస్తే అది కిడ్నీ వ్యాధికి సంకేతం కావచ్చని సూచిస్తున్నారు.

**మూత్రంలో రక్తం :** మూత్రంలో రక్తం కనిపించడం అనేది కిడ్నీలు దెబ్బతిన్నాయనడానికి తీవ్రమైన సంకేతమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూత్రంలో రక్తం వస్తే మూత్ర నాళానికి నష్టం జరిగిందని చెబుతున్నారు. ఇది మూత్రపిండాల్లో రాళ్లు, ఇన్ఫెక్షన్ లేదా తీవ్రమైన కిడ్నీ వ్యాధికి సంకేతం కావచ్చని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మూత్రం గులాబీ, ఎరుపు లేదా గోధుమ రంగు లేదా రక్తం గడ్డకట్టడాన్ని గమనించినట్లయితే వెంటనే సంబంధిత డాక్టర్‌ను సంప్రదించాలని సలహా ఇస్తున్నారు. మూత్రంలో రక్తం అనేది కిడ్నీ వ్యాధికి అత్యంత ఆందోళనకరమైన హెచ్చరిక సంకేతాల్లో ఒకటని పేర్కొంది.

**నురుగతో కూడిన మూత్రం :** నురుగుతో కూడిన మూత్రం రావడాన్ని ప్రోటీన్యూరియా అంటారు. కిడ్నీలు దెబ్బతిన్నప్పుడు ప్రోటీన్‌లను సమర్థంగా ఫిల్టర్ చేసే సామర్థ్యాన్ని కోల్పోయినప్పుడు మాత్రమే ఇలా జరుగుతుందని నిపుణులు అంటున్నారు. ఫలితంగా, అల్బుమిన్ వంటి ప్రోటీన్లు మూత్రంలోకి లీక్ అవుతాయని, దీనివల్ల మూత్రంలో నురుగు ఎక్కువగా కనిపిస్తుందని చెబుతున్నారు.

**శ్వాస ఆడకపోవడం :** కిడ్నీ వ్యాధి వల్ల ఊపిరితిత్తుల్లో ద్రవాలు పేరుకుపోవడానికి దారితీస్తాయంటున్నారు నిపుణులు. దీంతో శ్వాస ఆడకపోవడం లాంటి సమస్యలు తలెత్తుతాయని చెబుతున్నారు. ఇది కిడ్నీ వ్యాధి చివరి దశలో ఎక్కువగా కనిపిస్తుందని పేర్కొంటున్నారు. కానీ, కొందరిలో ఈ సమస్య ప్రారంభ దశల్లో కూడా సంభవించవచ్చని తెలియజేస్తున్నారు. శరీరం నుంచి వ్యర్థాలు, అదనపు ద్రవాలను ఫిల్టర్ చేయలేకపోతే అవి ఊపిరితిత్తుల్లో పేరుకుపోతాయని, దీని వల్ల శ్వాస తీసుకోవడం కష్టమవుతుందని పేర్కొంది. ముఖ్యంగా, విశ్రాంతి తీసుకునేటప్పుడు లేదా పడుకునేటప్పుడు శ్వాస తీసుకోవడంలో కష్టంగా ఉంటే వీలైనంత త్వరగా డాక్టర్‌ను సంప్రదించడం మంచిదట.

**నిరంతర అలసట, బలహీనత :** అలసట అనేక అనారోగ్య పరిస్థితులకు సాధారణ లక్షణం. కిడ్నీలు సరిగ్గా పనిచేయనప్పుడు శరీరం వ్యర్థ, విష పదార్థాలతో నిండిపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా, ఒంట్లో శక్తి లేకపోవడం, అలసటకు దారి తీస్తుందంటున్నారు. తగినంత విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా నిరంతర అలసటగా అనిపిస్తే కిడ్నీ వ్యర్థాలను సమర్థవంతంగా ఫిల్టర్ చేయడం లేదని అర్థం చేసుకోవాలని తెలియజేస్తున్నారు.

# వర్షాకాలంలో ఈ ఆహారాన్ని తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం పొంచి ఉంది సుమా

వర్షాకాలంలో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. అయితే ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం కూడా ముఖ్యం. ఈ సీజన్‌లో ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం చాలా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో వర్షాకాలంలో కొన్ని రకాల ఆహారపదార్థాలను తినవద్దు. ఎందుకంటే కొన్ని రకాల ఆహార పదార్థాలను తినడం వలనా ఆరోగ్యానికి హానికరమ. వర్షాకాలం ఆహ్లాదంగా, చల్లగా ఉంటుంది. అయితే ఈ కాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సమయంలో గాలిలో తేమ పెరుగుతుంది. ఇది బ్యాక్టీరియా , ఫంగస్ పెరుగుదల ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే వర్షాకాలంలో ఆహారం త్వరగా చెడిపోతుంది. ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వర్షాకాలంలో కనిపించిన ప్రతిదీ తినడం సరైనది కాదు. కనుక వర్షాకాలంలో ఏ ఆహారపదార్థాలను తినకూడదో నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం.. తద్వారా ఆరోగ్యంపై ఎటువంటి చెడు ప్రభావం ఉండదు. ఫుడ్ పాయిజనింగ్‌ను నివారించవచ్చు. ఫుడ్ పాయిజనింగ్ అంటే ఏమిటి? ఫుడ్ పాయిజనింగ్ అనేది కలుషితమైన లేదా బ్యాక్టీరియా సోకిన ఆహారం లేదా నీటిని తీసుకోవడం వల్ల సంభవించే సాధారణ సమస్య. అదే సమయంలో ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది సాధారణంగా వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, జ్వరం, బలహీనత వంటి సమస్యలను



కలిగిస్తుంది. వర్షాకాలం , వేసవి కాలంలో దీని ప్రమాదం మరింత పెరుగుతుంది. ఎందుకంటే తేమ, వేడి కారణంగా బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. దీనిని ఎలా నివారించాలో నిపుణులు చెప్పిన విషయాలు తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు? వర్షాకాలంలో వాతావరణం మారుతుందని, దీనివల్ల బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు ఉంటాయని గంగారామ్ హాస్పిటల్ సీనియర్ డైటీషియన్ ఫరేహా షానమ్ అంటున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరూ తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బయటి ఆహారం తినవద్దు. పండ్లు లేదా వండని ఆహారాలను, పచ్చి వస్తువులు వంటి వాటిని తినే సమయంలో జాగ్రత్త తీసుకోవాలి.

**మునగ విత్తనాలు ఇలా ట్రై చేయండి.. ఒత్తైన జుట్టు మీ సొంతం**

నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఫరేహా షానమ్ ఇంకా మాట్లాడుతూ స్ట్రీట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి. ముఖ్యంగా పానీ పూరి, పుదీనా నీరు వంటి నీళ్ళు ఎక్కువగా ఉండేవి.. మారుతున్న వాతావరణంలో ఈ పదార్థాలు ఇన్ఫెక్షన్‌కు కారణమవుతాయి, దీనివల్ల చర్మ అలెర్జీలు కూడా వస్తాయి. వీలైతే వర్షాకాలంలో ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినాలని.. వీలైనంత వరకు నాన్-వెజ్‌కు దూరంగా ఉండాలని డైటీషియన్ ఫరేహా షానమ్ సూచించారు. ఫుడ్ పాయిజనింగ్ అయినప్పుడు ఏమి తినాలి? త్రాగాలి? వర్షాకాలంలో మీకు లేదా ఇంట్లో ఎవరికైనా ఫుడ్ పాయిజన్ అయితే తినే ఆహారంలో కొన్ని విషయాలను చేర్చుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. హెల్త్‌లైన్ ప్రకారం ఫుడ్ పాయిజనింగ్ వల్ల వాంతులు, విరేచనాల సమస్య ఏర్పడుతుంది. అప్పుడు శరీరంలో నీటి కొరత ఉంటుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఎలక్ట్రోలైట్ , ద్రవ పదార్థాలను తీసుకోవాలి. దీనితో పాటు తక్కువ ఫైబర్, తక్కువ కొవ్వు ఉన్న ఆహారాన్ని తినాలి. బియ్యం, అరటిపండు, సాదా బంగాళాదుంపలు, ఓట్ మీల్ వంటి వాటిని తినే ఆహారంలో చేర్చుకోవాలి.

# డయాబెటిస్, అధిక బరువుకు చెక్ నెల రోజులు ఈ ఒక్కటి మానేస్తే చాలు!



ప్రతిరోజూ మనం తాగే టీ, కాఫీ నుండి తినే ప్రతి ఆహారం వరకు, చక్కెర ఒక భాగమైపోయింది. ఆధునిక ఆహారపు అలవాట్లలో మనం ఎక్కువగా తీసుకునే పదార్థం చక్కెర. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, అధికంగా చక్కెర వాడితే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఒక నెల రోజుల పాటు చక్కెరను పూర్తిగా మానేస్తే మీ శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో ఈ కథనంలో చూద్దాం. చక్కెరలో అధిక కేలరీలు ఉంటాయి. ఇవి మన శరీరంలో కొవ్వు రూపంలో పేరుకుపోతాయి. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరానికి అధిక కేలరీలు చేరవు. దీంతో బరువు తగ్గడం మొదలవుతుంది. ముఖ్యంగా, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు తగ్గి, మీ శరీరం మరింత అందంగా మారుతుంది.

**చక్కెర జబ్బు ముప్పు తగ్గుతుంది**

అధిక చక్కెర వాడకం ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది చక్కెర జబ్బు వచ్చే అవకాశాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. దీంతో ఇన్సులిన్ సున్నితత్వం మెరుగుపడుతుంది. చక్కెర జబ్బు వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

**శక్తి స్థిరంగా ఉంటుంది**

చక్కెర తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, ఇది త్వరగా అలసటను కూడా తెస్తుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరం సహజ శక్తి వనరులైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలపై ఆధారపడుతుంది. దీనివల్ల ఎక్కువ సేపు శక్తి ఉంటుంది. రోజంతా అలసట లేకుండా ఉత్సాహంగా ఉండగలరు.

**చర్మ సమస్యలు తగ్గుతాయి**

చక్కెర శరీరంలో వాపును పెంచుతుంది. దీనివల్ల మొటిమలు, దద్దుర్లు, చర్మం త్వరగా ముడతలు పడటం వంటి సమస్యలు వస్తాయి. ఒక నెల చక్కెరను తినకపోతే, చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. అంతేకాదు, చర్మంపై నూనె ఉత్పత్తి కూడా తగ్గుతుంది.

**మానసిక ఒత్తిడి తగ్గుతుంది**

చక్కెర మెదడుకు తాత్కాలిక సంతోషాన్ని ఇస్తుంది. కానీ, ఆ తర్వాత మానసిక ఒత్తిడిని, కోపాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. మీ నిద్ర కూడా మెరుగుపడుతుంది. ఇది మీ మానసిక ఆరోగ్యాన్ని మరింత పెంపొందిస్తుంది.

**రక్తపోటు నియంత్రణలో ఉంటుంది**

అధిక చక్కెర వాడకం రక్తపోటును పెంచుతుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, రక్తపోటు తగ్గి, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**పళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది**

పళ్లు పుచ్చిపోవడానికి, పళ్లలో చీము పట్టడానికి చక్కెర ప్రధాన కారణం. ఒక నెల రోజుల పాటు చక్కెరను మానేస్తే, పళ్లలో బ్యాక్టీరియా పెరుగుదల తగ్గుతుంది. పళ్ల సమస్యలు కూడా తగ్గుతాయి. ఒక నెల చక్కెరను మానేయడం వల్ల మీ శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బరువు తగ్గడం, ఆరోగ్యకరమైన చర్మం, మంచి మానసిక స్థితి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గడం వంటివి ఇందులో ఉన్నాయి. చక్కెరను మానేయడం సవాలుగా ఉన్నప్పటికీ, దాని ప్రయోజనాలు చాలా గొప్పవి. కాబట్టి, మీ ఆహారంలో సహజమైన తీపిని చేర్చుకుని, చక్కెర వినియోగాన్ని తగ్గించడానికి ప్రయత్నించండి.

# ఒత్తైన మెరిసే జుట్టు కావాలా మునగ విత్తనాలు ట్రై చేయండి ఎలా ఉపయోగించాలంటే



మునగాకు మునగ కాయ, మునగపువ్వులో మాత్రమే కాదు మునగ విత్తనాల్లో కూడా ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ముఖ్యంగా జుట్టు పెరిగేందుకు మునగ విత్తనాలు ఎంతగానో ఉపయోగపడతాయి. జుట్టు పెరుగుదల కోసం రసాయనాలతో నిండిన ఉత్పత్తులతో విసిగిపోయివారు జుట్టు పెరుగుదల కోసం మునగ గింజలను ఉపయోగించండి. పురాతన ఆయుర్వేదంలో వీటిని జుట్టు పెరుగుదల కోసం ఉపయోగించేవారు. ఈ రోజు ఎలా వాటిని ఉపయోగించాలో తెలుసుకుందాం.. మునగ గింజలలో కూడా పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి జుట్టుకు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. వీటిల్లో జింక్, ఐరన్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు %ూ, జు , జ% లు అధికంగా ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యకరమైన జుట్టు, బలమైన జుట్టు కుదుళ్లకు కీలకమైనవి. జింక్ జుట్టు కుదుళ్ల మరమ్మత్తును చేస్తుంది. ఐరెన్ తల చర్మంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఒమేగా-3లు జుట్టు పొడిబారడం తగ్గిస్తుంది. మోరింగ సీడ్ ఆయిల్ స్కాల్ప్ మసాజ్: మునగ గింజలు నూనె రూపంలో కూడా దొరుకుతుంది. ఇది జుట్టుకు అత్యంత ప్రభావవంతమైన నూనె. మునగ గింజల నూనె తేలికైనది, జిడ్డు లేనిది, యాంటీఆక్సిడెంట్లు, పోషకాలతో నిండి ఉంది. ఈ నూనెను ఎలా ఉపయోగించాలంటే రెండు టేబుల్ స్పూన్ల మునగ గింజల నూనెను వేడి చేయండి. జుట్టును విభాగాలుగా విడదీసి, నేరుగా నూనెను తలకు అప్లై చేయండి. రక్త ప్రసరణను పెంచడానికి 5-10 నిమిషాలు వృత్తాకారంగా సున్నితంగా మసాజ్ చేయండి. కనీసం 1 గంట లేదా రాత్రంతా అలాగే ఈ నూనెని ఉంచండి. తర్వాత తేలికపాటి షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేయడం వలన జుట్టు మందంగా ఒత్తుగా పెరుగుతుంది.

**నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు**

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఎముకలు బలహీనంగా ఉన్నాయా.. ఈ కూరగాయలను తినే ఆహారంలో చేర్చుకోండి..

మునగ గింజల హెయిర్ మాస్క్: మునగ గింజల పొడిని ఉపయోగించడం వల్ల నిస్తేజంగా, పెళుసుగా ఉండే జుట్టు కుదుళ్ళను పునరుద్ధరించవచ్చు. జుట్టులోని తేమ సమతుల్యతను పునరుద్ధరించవచ్చు. ఎలా ఉపయోగించాలంటే .. 2 టేబుల్ స్పూన్ల మునగ గింజల పొడి, 1 టేబుల్ స్పూన్ కలబంద జెల్ లేదా పెరుగు, 1 టేబుల్ స్పూన్ తేనె తీసుకుని దీనిలో కొన్ని చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ వేసుకుని వీటన్నిటిని మెత్తని పేస్ట్‌లా కలపండి. ఈ మిశ్రమాన్ని తలకు.. జుట్టు పొడవునా సమానంగా అప్లై చేయండి. తర్వాత 30-45 నిమిషాలు అలాగే ఉంచండి. అనంతరం జుట్టుని చల్లటి నీరు, తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి. .. ఖాళీ కడుపుతో ప్రతిరోజూ 1-2 విత్తనాలతో ప్రారంభించండి. వాటిని పచ్చిగా తినండి లేదా గోరువెచ్చని నీటితో వేసుకుని తెసుకోండి. అంతేకాదు మునగ విత్తనాలను చూర్ణం చేసి స్మూతీలు, సూప్‌లు లేదా సలాడ్‌లకు కూడా జోడించవచ్చు. ఇలా తీసుకోవడం వలన కాలక్రమేణా పోషకాల శోషణ, హార్మోన్ల సమతుల్యత , రక్త ప్రసరణను పెంచుతుంది,ఇవన్నీ జుట్టు పెరుగుదలకు కీలకమైనవి. హెచ్చరిక: మునగ గింజలు శక్తివంతమైనవి. తక్కువ పరిమాణంలో ప్రారంభించే ముందు వైద్యుడిని సంప్రదించండి, ముఖ్యంగా గర్భవతి లేదా మందులు తీసుకునేవారు తప్పని సరిగా వైద్య సలహా తీసుకోవాలి. జుట్టు పెరుగుదల కోసం ఎలా జుట్టు సంరక్షణ దినచర్యలో భాగంగా మునగ గింజలను చేర్చుకోవడం వలన బలమైన, ఆరోగ్యకరమైన జుట్టును పొందడానికి సహజమైన, ఖర్చుతో కూడుకున్న మార్గం. మునగ గింజల నూనెను రాసుకున్నా, మాస్క్ తయారు చేసుకున్నా, స్మూతీలుగా తీసుకున్నా ఫలితం కనిపించాలంటే విడవకుండా 4-6 వారాల ఉపయోగించాలీ. అప్పుడే తగిన ఫలితం కనిపిస్తుంది.

# హోర్ముజ్ జలసంధిని మళ్లీ మూసేసిన ఇరాన్

## ఇజ్రాయెల్ దాడులతో సంక్షోభంలోకి కాల్పుల విరమణ ఒప్పందం..




అమెరికా - ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చిన కేవలం ఒక్క రోజులోనే తీవ్ర సంక్షోభంలో పడింది. ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లా ఉగ్రవాద సంస్థపై ఇజ్రాయెల్ లెబనాన్‌లో తన దాడులను అకస్మాత్తుగా తీవ్రతరం చేయడమే ఇందుకు ప్రధాన కారణం.ఇజ్రాయెల్ రక్షణ దళాలు కేవలం పది నిమిషాల వ్యవధిలోనే బీరుట్, బెకా లోయ, దక్షిణ లెబనాన్‌లోని సుమారు వందకు పైగా లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. ఈ మెరుపు దాడుల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోగా, వందల సంఖ్యలో ప్రజలు గాయపడినట్లు లెబనీస్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పరిణామం రెండు వారాల పాటు శాంతిని నెలకొల్పాలని భావించిన అమెరికా-ఇరాన్ ప్రణాళికను కుప్పకూలే అంచుకు చేర్చింది.ఈ ఉద్రిక్తతలకు బలమైన కారణం కాల్పుల విరమణ పరిధిపై ఉన్న భిన్నమైన అవగాహన. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఈ ఒప్పందంలో లెబనాన్ భాగం కాదని స్పష్టంగా ప్రకటించారు. ఇరాన్, అమెరికా, గల్ఫ్ మిత్రదేశాల మధ్య నేరుగా ఉన్న శత్రుత్వాన్ని తగ్గించడమే ఈ ఒప్పంద ఉద్దేశమని.. లెబనాన్‌లో ఇజ్రాయెల్ చర్యలను నిలిపివేస్తామని తాము ఎప్పుడూ వాగ్దానం చేయలేదని ఆయన పేర్కొన్నారు.దీనిపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. ఇజ్రాయెల్ ద్వారా యుద్ధాన్ని కొనసాగిస్తూ కాల్పుల విరమణ పాటించడం సాధ్యం కాదని, బంతి ఇప్పుడు అమెరికా కోర్టులోనే ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి హెచ్చరించారు. లెబనాన్‌పై దాడులకు నిరసనగా ఇరాన్ తన అత్యంత శక్తివంతమైన ఆయుధమైన హోర్ముజ్ జలసంధిని మరోసారి దిగ్బంధించింది. ప్రపంచ ముడి చమురు, సహజ వాయువు రవాణాలో 20 శాతం వాటా కలిగిన ఈ మార్గం మూతపడటం అంతర్జాతీయంగా ఇంధన ధరల పెరుగుదలకు, ఆర్థిక మందగమనానికి దారి తీసే ప్రమాదం ఉంది.హోర్ముజ్ జలసంధి వేదికగా ఇరాన్ భారీ స్కెచ్.. 500 బిలియన్ డాలర్ల రెవిన్యూ టార్గెట్.. ప్రపంచ దేశాలకు బిగ్ షాక్.. హోర్ముజ్ జలసంధి వేదికగా ఇరాన్ భారీ స్కెచ్.. 500 బిలియన్ డాలర్ల రెవిన్యూ టార్గెట్.. ప్రపంచ దేశాలకు బిగ్ షాక్..ఇజ్రాయెల్ తన పంథాను సమర్థించుకుంటూ, ఉగ్రవాద ముప్పులను నిర్మూలించడమే తమ లక్ష్యమని స్పష్టం చేసింది. అక్టోబర్ 7, 2023 నాటి మారణకాండ తర్వాత హమాస్, హిజ్బుల్లా, హౌతీల నుండి ఎదురవుతున్న ముప్పులను ఎదుర్కోవడంలో తాము రాజీ పడబోమని ప్రధానమంత్రి నెతన్యాహు ప్రకటించారు. అయితే, ఇరాన్ తన దాడులను నిలిపివేసి ఇతర జలసంధులను తెరిస్తే, ట్రంప్ నిర్ణయానికి మద్దతు ఇస్తామని ఆయన ఒక షరతును కూడా ఉంచారు.ఇదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు సైనిక సహకారం అందించే దేశాలపై 50 శాతం భారీ సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించి ఒత్తిడిని మరింత పెంచారు. ఇరాన్ యొక్క అణు సామర్థ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తామని, యురేనియం సుసంపన్నతను అనుమతించబోమని ఆయన ఖచ్చితంగా చెబుతున్నారు.ప్రస్తుతానికి అమెరికా, ఇరాన్ల మధ్య చర్చలకు పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా మారే అవకాశం కనిపిస్తోంది. జేడీ వాన్స్ నేతృత్వంలోని బృందం ఇరాన్ ప్రతినిధులతో భేటీ కావాల్సి ఉంది. కానీ, ఒకవైపు లెబనాన్‌లో ఇజ్రాయెల్ భీకర దాడులు, మరోవైపు ఇరాన్ హోర్ముజ్ జలసంధి దిగ్బంధనం మరియు అమెరికా విధిస్తున్న కొత్త ఆర్థిక ఆంక్షలు ఈ శాంతి ప్రయత్నాలను క్లిష్టతరం చేస్తున్నాయి.ఇరాన్ తన అనుచర సంస్థలైన హిజ్బుల్లాను కాపాడుకోవాలని చూస్తుండగా, ఇజ్రాయెల్ వారిని పూర్తిగా తుడిచిపెట్టాలని నిశ్చయించుకుంది. ఈ పరస్పర విరుద్ధ లక్ష్యాల మధ్య, కేవలం రెండు వారాల కాలపరిమితి గల కాల్పుల విరమణ ఒప్పందం నిలబడుతుందా లేదా అన్నది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతోంది. దౌత్యం ద్వారా ఈ సమస్యకు ముగింపు పలకాలని అమెరికా సెనేటర్లు ఆశిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో యుద్ధ మేఘాలు ఏమాత్రం తగ్గడంలేదు.

# బంగారం, వెండి ధరల పెరుగుదలపై కీలక అప్‌డేట్

## కొత్త లక్ష్యాలను విడుదల చేసిన ఆర్థిక నిపుణులు



నేడు, ఏప్రిల్ 8, 2026, బుధవారం నాడు అంతర్జాతీయ మార్కెట్లలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. అమెరికా మరియు ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తక్షణ మరియు లోతైన ప్రభావాన్ని చూపింది. ఈ ఒప్పందంతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గడం, చమురు ధరలు భారీగా పతనం కావడం వల్ల సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం మరియు వెండి ధరలు సరికొత్త రికార్డుల దిశగా దూసుకెళ్తున్నాయి. నేడు బంగారం ధర 3 శాతం పైగా పెరిగి ఔన్సుకు 4,850 డాలర్లకు చేరగా, వెండి ధర ఏకంగా 7 శాతం లాభపడి 77 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది.ఈ చారిత్రాత్మక మార్పుకు ప్రధాన కారణం..అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం. ఇరాన్ ప్రతిపాదించిన 10-సూత్రాల ప్రణాళికను చర్చలకు ప్రారంభ బిందువుగా ఆయన అంగీకరించడంతో ఈ తాత్కాలిక శాంతి ఒప్పందం సాధ్యమైంది.దీని ఫలితంగా, ఫిబ్రవరి చివరలో ఉద్రిక్తతలు మొదలైనప్పటి నుండి మొదటిసారిగా ముడి చమురు ధర బ్యారెల్‌కు 100 డాలర్ల కంటే దిగువకు పడిపోయింది. చమురు ధరల తగ్గుదల వల్ల ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గుతుందని, దీనివల్ల కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచే కఠిన నిర్ణయాల నుండి వెనక్కి తగ్గుతాయని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. ఈ అంచనాలే విలువైన లోహాల వైపు పెట్టుబడులు మళ్లేలా చేశాయి.కరెన్సీ మార్కెట్‌లో డాలర్ బలహీనపడటం కూడా బంగారానికి కలిసొచ్చింది. యూరోతో పోలిస్తే డాలర్ విలువ 0.8 శాతం పడిపోవడంతో, ఇతర కరెన్సీలు ఉన్న కొనుగోలుదారులకు చౌకగా మారింది. మరోవైపు, హోర్ముజ్ జలసంధి తెరుచుకోవడం వల్ల ఇంధన సరఫరా మెరుగుపడుతుందని.. ఇది వెండికి పారిశ్రామికంగా స్థిరమైన డిమాండ్‌ను కల్పిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. వెండి ప్రస్తుతం తన "టర్బో-గోల్డ్" స్వభావాన్ని ప్రదర్శిస్తూ, బంగారం కంటే వేగంగా దూసుకుపోతోంది. సాంకేతికంగా చూస్తే, వెండికి 79.50 నుండి 80 డాలర్ల వరకు మార్గం సుగమంగా కనిపిస్తోంది.భగ్గుమన్న బంగారం ధరలు.. ఈ రోజు పెరుగుదలతో పసిడి రేటు ఎంత వరకు వెళ్లిందంటే.. ఏప్రిల్ 8, బుధవారం ధరలు ఇవే.. భగ్గుమన్న బంగారం ధరలు.. ఈ రోజు పెరుగుదలతో పసిడి రేటు ఎంత వరకు వెళ్లిందంటే.. ఏప్రిల్ 8, బుధవారం ధరలు ఇవే..బంగారం ధరల సాంకేతిక విశ్లేషణను పరిశీలిస్తే, ప్రస్తుతం ఇది 4,850 డాలర్ల వద్ద ఉన్న కీలకమైన నిరోధక స్థాయిని (50 ) పరీక్షించింది. జనవరిలో నమోదైన గరిష్ట స్థాయి 5,600 డాలర్లతో పోలిస్తే ఇది కొంత తక్కువగా ఉన్నప్పటికీ, ప్రస్తుత ర్యాలీ దిద్దుబాటు దశ ముగుస్తుందనడానికి సంకేతంగా కనిపిస్తోంది. దీర్ఘకాలికంగా చూస్తే ఫిబొనాచీ ఎక్స్‌టెన్షన్స్ ప్రకారం బంగారం ధర ఔన్సుకు 7,000 డాలర్ల వరకు వెళ్లవచ్చని అంచనాలు ఉన్నాయి. అదేవిధంగా, వెండి ధర కూడా 155 డాలర్ల లక్ష్యాన్ని చేరుకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.అయితే, ఈ కాల్పుల విరమణ ఒప్పందం శాశ్వత శాంతికి దారితీస్తుందా లేదా అనేది ఇంకా స్పష్టత లేదు. హోర్ముజ్ జలసంధిపై నియంత్రణ, పౌర అణు కార్యక్రమం వంటి సున్నితమైన అంశాలు ఈ చర్చల్లో ఉన్నాయి. జేపీమోర్గాన్, వెల్స్ ఫార్గో వంటి ప్రముఖ ఆర్థిక సంస్థలు సెంట్రల్ బ్యాంకుల బంగారు కొనుగోళ్ల ఆధారంగా తమ అంచనాలను పెంచాయి.ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలలో పెరుగుతున్న చైనా ప్రభావం, పెట్రోడాలర్ వ్యవస్థకు పొంచి ఉన్న ముప్పు వంటి అంశాలు పెట్టుబడిదారులను బంగారం వంటి సురక్షిత ఆస్తుల వైపు నడిపిస్తున్నాయి. 2026 మొదటి త్రైమాసికంలో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోత దృశ్యాలు తెరపైకి వస్తే, డాలర్ మరింత బలహీనపడి బంగారం, వెండి ధరలు ఊహించని స్థాయికి చేరవచ్చు.డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఉద్యోగం కంటే సొంత వ్యాపారమే మిన్న



## ఒంటరిగా వంట చేస్తూ నెటిజన్ల మనసు గెలిచిన టెక్కీ!

ప్రస్తుతం ఐటీ రంగంలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలు పెరుగుతున్న వేళ, ఒక యువకుడు తీసుకున్న నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. బెంగళూరు లోని ఎలక్ట్రానిక్ సిటీ ఫేజ్ 1లో నివసించే 23 ఏళ్ల యువకుడు తన కార్పొరేట్ ఉద్యోగానికి రాజీనామా చేసి, తన చిన్న ఫ్లాట్ నుండే ఒక క్లౌడ్ కిచెన్ స్టార్టప్‌ను ప్రారంభించాడు. ఎవరి సాయం లేకుండా వంట చేయడం, క్లీనింగ్, ప్యాకేజింగ్ , లాజిస్టిక్స్ వంటి అన్ని పనులను తనే స్వయంగా నిర్వహిస్తూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాడు."ఈరోజు ఒక సాహసోపేతమైన అడుగు వేశాను"సదరు యువకుడు రెడ్డిట్ వేదికగా తన అనుభవాన్ని పంచుకుంటూ.. "నాకు 23 ఏళ్లు, ఈరోజే నా ఉద్యోగానికి రాజీనామా చేశాను. నా సొంత ప్లాన్ ప్రకారం ఎలక్ట్రానిక్ సిటీలోని నా చిన్న ఫ్లాట్ నుండే క్లౌడ్ కిచెన్ మొదలుపెట్టాలని నిర్ణయించుకున్నాను. ప్రస్తుతం అన్నీ నేనే చూసుకుంటున్నాను. నా దగ్గర పెద్దగా డబ్బు లేదు, కేవలం జోమాటోలో రిజిస్టర్ చేయడానికి , ప్యాకేజింగ్ మెటీరియల్ కొనడానికి మాత్రమే సరిపడా నిధులు ఉన్నాయి. ఇది సక్సెస్ అవుతుందో లేదో తెలియదు కానీ, నా వంతు ప్రయత్నం చేస్తున్నాను" అని రాసుకొచ్చాడు.'అర్బన్ తడ్కా'కు పెరుగుతున్న మద్దతుఅతని పోస్ట్‌కు బెంగళూరు నెటిజన్ల నుండి విశేష స్పందన లభించింది. తన క్లౌడ్ కిచెన్ పేరు 'అర్బన్ తడ్కా' అని అతను వెల్లడించగా, ఎలక్ట్రానిక్ సిటీ పరిసరాల్లో ఉండే కాలేజీ విద్యార్థులు , ఉద్యోగులు అతనికి మద్దతుగా నిలుస్తున్నారు. ఈ కిచెన్ ద్వారా నార్త్ ఇండియన్ ఫుడ్, స్ట్రీట్ ఫుడ్, రోల్స్ , శాండ్‌విచ్‌లు విక్రయిస్తున్నట్లు అతను తెలిపాడు.నెటిజన్ల సలహాలు.. హెచ్చరికలుఈ సాహసాన్ని మెచ్చుకుంటూనే నెటిజన్లు కొన్ని విలువైన సూచనలు చేశారు..క్వాలిటీ ఫోటోలు: జోమాటో, స్విగ్గీ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో ఆహార పదార్థాల ఫోటోలు ఆకర్షణీయంగా ఉండాలని, క్యాలరీల వివరాలు జోడించాలని సూచించారు.పరిశుభ్రత ముఖ్యం: "ఒక్కసారి కస్టమర్‌కు ఆరోగ్యం పాడైనా, మళ్ళీ ఆ గ్రూప్ నుండి మీకు ఆర్డర్లు రావు. కాబట్టి ఫుడ్ హ్యాండ్లింగ్‌లో అత్యంత జాగ్రత్తగా ఉండాలి" అని ఒక యూజర్ హెచ్చరించాడు.స్వయం ఉపాధి: "ఈ రోజుల్లో జీతం మీద ఆధారపడటం కంటే, సొంతంగా ఏదైనా చేసుకోవడం ఉత్తమం" అంటూ మరికొందరు అతనికి ధైర్యం చెప్పారు.యువతకు ఒక పాఠంబెంగళూరు వంటి ఖరీదైన నగరంలో, అదీ 23 ఏళ్ల వయసులో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చిన్న విషయం కాదు. బెంగళూరు లో పెరిగిపోతున్న జీవన వ్యయం , ఉద్యోగ అనిశ్చితి మధ్య, ఈ యువకుడి ప్రయత్నం ఎంతోమందికి స్ఫూర్తినిస్తోంది. సరైన ప్లానింగ్, నాణ్యమైన ఆహారం అందిస్తే ఈ క్లౌడ్ కిచెన్ భవిష్యత్తులో పెద్ద బ్రాండ్‌గా మారే అవకాశం ఉందని నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు.మొత్తంగా చెప్పాలంటే, రిస్క్ తీసుకునే గుణం ఉంటేనే వ్యాపారంలో రాణించగలమని ఈ యువకుడు నిరూపిస్తున్నాడు. కార్పొరేట్ ఏసీ గదుల నుండి కిచెన్‌లోని వేడి గదులకు మారడం అంత సులభం కాదు. కానీ, తన కల కోసం అతను పడుతున్న కష్టం చూస్తుంటే, బెంగళూరు స్టార్టప్ కల్చర్ మళ్ళీ కొత్త పుంతలు తొక్కుతోందని అనిపిస్తుంది. అతని ప్రయత్నం విజయవంతం కావాలని కోరుకుందాం.

# లేఆఫ్స్ నుండి తప్పించుకోవాలంటే ఏకైక మార్గం ఇదే

## గోల్డ్‌మన్ సాక్స్ కీలక సూచన!




ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో కొనసాగుతున్న లేఆఫ్స్ భయాలకు తోడు, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ సాక్స్ ఒక చేదు వార్తను మోసుకొచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఉద్యోగం కోల్పోవడం అనేది కేవలం తాత్కాలిక నిరుద్యోగమే కాదు, అది ఒక వ్యక్తి కెరీర్‌పై పదేళ్ల వరకు ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని ఈ నివేదిక హెచ్చరిస్తోంది. గత 40 ఏళ్ల లేబర్ మార్కెట్ డేటాను విశ్లేషించిన తర్వాత బ్యాంక్ ఈ ముగింపుకు వచ్చింది.ఆదాయంలో భారీ కోత , కెరీర్ సెట్‌బ్యాక్గోల్డ్‌మన్ సాక్స్ విశ్లేషణ ప్రకారం, ఏఐ వంటి టెక్నాలజీ మార్పుల వల్ల ఉద్యోగం కోల్పోయిన వారు మళ్ళీ కొత్త ఉద్యోగం సంపాదించినా, వారి ఆదాయం సగటున 3 శాతం తగ్గుతోంది.దీర్ఘకాలిక ప్రభావం: ఉద్యోగం పోయిన పదేళ్ల తర్వాత కూడా, ఈ బాధితుల ఆదాయ వృద్ధి , స్థిరంగా ఉన్న ఉద్యోగుల కంటే 10 శాతం తక్కువగా ఉంటోంది.ఇతర కారణాలతో పోలిస్తే: సాధారణ కారణాల వల్ల ఉద్యోగం కోల్పోయిన వారి కంటే, టెక్నాలజీ మార్పుల వల్ల ఉద్యోగం పోయిన వారి ఆదాయ వృద్ధి 5 శాతం తక్కువగా నమోదవుతోంది.ఆక్యుపేషనల్ డౌన్‌గ్రేడింగ్: నైపుణ్యాల విలువ తగ్గింపుఒక ఉద్యోగి ఏఐ వల్ల తన పొజిషన్‌ను కోల్పోయినప్పుడు, అతను తన తదుపరి ఉద్యోగంలో అంతకుముందు చేసిన దానికంటే తక్కువ నైపుణ్యాలు కలిగిన హోదాకు పరిమితం కావాల్సి వస్తోంది. ఏ టెక్నాలజీ అయితే వారి ఉద్యోగాన్ని తొలగించిందో, అదే టెక్నాలజీ వారి పాత నైపుణ్యాల విలువను కూడా తగ్గించేస్తోంది. దీనివల్ల ఆర్థికంగా నిలదొక్కుకోవడం కష్టమై, ఇల్లు కొనడం వంటి కీలక జీవిత లక్ష్యాలు ఆలస్యమవుతున్నాయని నివేదిక పేర్కొంది.నిరుద్యోగ గండం.. ఇప్పటికే మొదలైంది!గడిచిన ఏడాది కాలంలో ఏఐ సంబంధిత మార్పుల వల్ల నెలకు సుమారు 16,000 ఉద్యోగాల వృద్ధి తగ్గినట్లు గోల్డ్‌మన్ సాక్స్ అంచనా వేసింది. రాబోయే దశాబ్ద కాలంలో అమెరికాలోని సుమారు 7 శాతం మంది ఉద్యోగులపై ఈ లేఆఫ్స్ ప్రభావం ఉండవచ్చని తెలిపింది. ముఖ్యంగా ఆర్థిక మాంద్యం సమయంలో ఇలాంటి ఉద్యోగ నష్టాలు జరిగితే కోలుకోవడం మరింత భారంగా మారుతుంది.రీట్రైనింగ్ ఒక్కటే మార్గంఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఒక శుభవార్త ఉంది. ఉద్యోగం కోల్పోయిన తర్వాత కొత్త నైపుణ్యాలను నేర్చుకున్న వారి పరిస్థితి మెరుగ్గా ఉంది.కొత్త స్కిల్స్ నేర్చుకున్న వారి వేతన వృద్ధి మరో 2 శాతం పెరుగుతోంది.వీరు మళ్ళీ నిరుద్యోగులుగా మారే అవకాశం 10 శాతం తగ్గుతోంది. గోల్డ్‌మన్ సాక్స్ ప్రకారం.. ఏఐ విప్లవాన్ని తట్టుకోవాలంటే ప్రభుత్వం, కంపెనీలు రీట్రైనింగ్ ప్రోగ్రామ్‌లను ప్రోత్సహించడం అత్యంత అవసరం.మొత్తంగా చెప్పాలంటే, ఏఐ వల్ల వచ్చే మార్పులు అనివార్యం. కేవలం ఉద్యోగం పోతుందని భయపడటం కంటే, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారానే ఈ లేఆఫ్స్ గండం నుండి గట్టెక్కవచ్చు. గోల్డ్‌మన్ సాక్స్ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తు కోసం సిద్ధపడటం ప్రతి ఉద్యోగికి నేడు ఒక అనివార్యమైన బాధ్యత.

# ఇరాన్ ప్రతిపాదనను చెత్త బుట్టలో పడేసిన ట్రంప్



## టెహ్రాన్ కోరికల జాబితాను ఆమోదించే ప్రసక్తే లేదన్న వైట్ హౌస్..

ఇరాన్ పంపిన శాంతి ప్రతిపాదనపై వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రతిపాదనను ట్రంప్ చెత్తబుట్టలో పడేశారని తెలిపారు. ఇవి ఆచరణయోగ్యం కావని, పూర్తిగా అసంబద్ధమైనవిగా ఉన్నాయన్నారు. ఇరాన్ పంపిన తొలి శాంతి ప్రతిపాదనను డొనాల్డ్ ట్రంప్, ఆయన సంప్రదింపుల బృందం ఎంత కఠినంగా తిరస్కరించాయో వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ చేసిన వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.ఇరాన్ ప్రతిపాదించిన అంశాలు అమెరికా జాతీయ ప్రయోజనాలకు ఏమాత్రం అనుగుణంగా లేవని, అందుకే ఆ ప్రతిపాదనను ప్రాథమికంగానే అసంబద్ధమైనదిగా పరిగణించి పక్కన పెట్టేశారని ఆమె వివరించారు. లీవిట్ మాటల్లో చెప్పాలంటే.. అధ్యక్షుడు ట్రంప్ ఆ ప్రతిపాదనను ఏమాత్రం ఉపేక్షించకుండా అక్షరాలా చెత్తబుట్టలో పడేశారు. ఇది ఇరాన్ పట్ల ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిక్కచ్చి వైఖరిని ప్రతిబింబిస్తోంది. ఇరాన్ తన కోరికల జాబితాను ఒక ఒప్పంద పత్రంలా భావించి పంపడం ఆమోదయోగ్యం కాదని, అటువంటి ఏకపక్ష డిమాండ్లను అమెరికా ఎన్నడూ అంగీకరించబోదని ఆమె నొక్కి చెప్పారు.ముఖ్యంగా, ప్రస్తుతం బహిరంగంగా ప్రచారంలో ఉన్న ఇరాన్ యొక్క 10-సూత్రాల ప్రణాళికకు, వాస్తవంగా చర్చల వేదికపై జరిగిన సంభాషణలకు అస్సలు పొంతన లేదని లీవిట్ వెల్లడించారు. ఇరాన్ ప్రభుత్వం ప్రజల ముందు ఒక రకమైన ప్రతిపాదనను ఉంచుతూ, తెరవెనుక మరో రకమైన అసమంజసమైన కోరికలను కోరుతోందని ఆమె వ్యాఖ్యల సారాంశం. ఆదేశాల మేరకు, జీఱ ఝఅఎవ నేతృత్వంలో ఒక ఉన్నత స్థాయి అమెరికా ప్రతినిధి బృందం ఈ వారాంతంలో కు వెళ్లనుంది. ఈ బృందంలో ప్రత్యేక రాయబారి సలహాదారు కూడా ఉన్నారు. ప్రెస్ సెక్రటరీ తెలిపిన వివరాల ప్రకారం.. అధికారులతో దౌత్య చర్చలు జరగనున్నాయి. ప్రాంతీయ భద్రత, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలపై ఈ చర్చలు కేంద్రీకృతం కానున్నాయి. స్థానిక కాలమానం ప్రకారం శనివారం ఉదయం మొదటి విడత చర్చలు ప్రారంభం కానున్నాయి.

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

## 250 మంది మృతి




మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో అమెరికా, ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటల్లోనే ఇజ్రాయెల్.. లెబనాన్‌పై భీకర వైమానిక దాడులకు దిగింది. ఈ దాడుల్లో 250 మందికి పైగా మరణించగా, 1100 మందికి పైగా గాయపడ్డారు. ఈ పరిణామ ంతో కాల్పుల విరమణ ఒప్పందం భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి కాల్పుల విరమణను ప్రకటించారు. హార్మూజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలకు అనుమతించేందుకు ఇరాన్ అంగీకరించింది. అయితే, ఈ ఒప్పందం ప్రకటించిన వెంటనే ఇజ్రాయెల్.. లెబనాన్‌లోని బీరుట్, బెకా లోయ సహా హిజ్బుల్లా స్థావరాలే లక్ష్యంగా విరుచుకుపడింది. అమెరికాతో కుదిరిన ఒప్పందం తమకు, హిజ్బుల్లాకు మధ్య జరుగుతున్న పోరాటానికి వర్తించదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ కూడా లెబనాన్‌లో జరుగుతున్నది ఒక "ప్రత్యేక ఘర్షణ" అని వ్యాఖ్యానించారు.ఈ దాడులను ఐక్యరాజ్యసమితి తీవ్రంగా ఖండించింది. ఒప్పందం కుదిరిన గంటల వ్యవధిలోనే ఇంతటి మారణహోమం జరగడం నమ్మశక్యంగా లేదని యూఎన్ మానవ హక్కుల చీఫ్ వోల్కర్ టర్క్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా ఉత్తర ఇజ్రాయెల్‌పై రాకెట్లతో దాడి చేసినట్లు హిజ్బుల్లా ప్రకటించింది. "ఇజ్రాయెల్-అమెరికా దురాక్రమణ ఆగే వరకు తమ ప్రతిదాడులు కొనసాగుతాయి" అని హిజ్బుల్లా హెచ్చరించింది.ఈ పరిణామాల నేపథ్యంలో ఏప్రిల్ 10న ఇస్లామాబాద్‌లో జరగాల్సిన తదుపరి చర్చలు అత్యంత కీలకంగా మారాయి. కాల్పుల విరమణ వార్తతో 95 డాలర్ల దిగువకు పడిపోయిన బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర, లెబనాన్ దాడులతో మళ్లీ 97 డాలర్లకు పెరిగింది.



## పెద్ద యాక్సిడెంట్.. ఇండస్ట్రీలో ఎవరూ పట్టించుకోలేదు.. హీరో ఆవేదన

టాలీవుడ్ హీరో శర్వానంద్ ఈ మధ్య చెప్పి మరీ హిట్ కొడుతున్నాడు. ఈ ఏడాది సంక్రాంతికి 'నారీ నారీ నడుమ మురారి' మూవీతో విజయం అందుకున్నాడు. ఇప్పుడు సమ్మర్‌లో 'బైకర్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో శర్వానంద్ తన కెరీర్‌లో ఎదురైన చేదు అనుభవాన్ని పంచుకున్నాడు. శర్వానంద్ మాట్లాడుతూ.. నేనెప్పుడూ స్టార్‌డమ్‌ను దృష్టిలో పెట్టుకుని సినిమాలు చేయలేదు. కేవలం కథల్ని మాత్రమే నమ్ముకుంటూ ముందుకు వెళ్లాను. జాను మూవీ కోసం థాయ్‌లాండ్‌లో స్కైడైవింగ్ చేస్తూ పెద్ద ప్రమాదానికి గురయ్యాను. అది కేవలం సినిమా కోసమే చేశాను.. నేను ప్రాణాపాయ స్థితిలో ఉంటే ఇండస్ట్రీలో ఎవరూ స్పందించలేదు. అది చూసి బాధ పడ్డాను. అసలు నాకు ప్రమాదం జరిగిందని కూడా కొందరికి తెలియనే తెలియదు. అంటే నేను అంత తక్కువవాడినా? నేను సరిగా కష్టపడట్లేదా? నా పనైపోయిందా? అని చాలా ఫీలయ్యాను. బైకర్‌తో నేనేంటో నిరూపించుకోవాలనుకున్నాను, నిరూపించుకున్నాను అని శర్వానంద్ తెలిపాడు. ఇది విన్న అభిమానులు శర్వా మనసులో ఇంత బాధ ఉందా? అని కామెంట్లు చేస్తున్నారు.



## రాకా కేవలం సినిమా మాత్రమే కాదు.. అంతకు మించి: అట్లీ ట్వీట్ వైరల్

ఐకాన్ స్టార్ అభిమానులకు ఈ రోజు పండగే. బన్నీ బర్త్ డే సందర్భంగా అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చారు డైరెక్టర్ అట్లీ. ఎక్కడా లీక్ కాకుండా అల్లు అర్జున్- అట్లీ కాంబోలో వస్తోన్న మూవీ టైటిల్ రివీల్ చేశారు. బన్నీ పుట్టినరోజున మూవీ టైటిల్ ప్రకటించారు. అంతేకాకుండా ఫస్ట్ లుక్ పోస్టర్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. తొలిసారి వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తోన్న మూవీకి రాకా అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అట్లీ.. హీరో అ?ల్లు అర్జున్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్ డే అల్లు అర్జున్ సార్ అంటూ ట్విటర్‌లో రాసుకొచ్చారు. రాకా కేవలం సినిమా మాత్రమే కాదన్నారు. కొన్నేళ్లుగా నా వెంట మోసుకొస్తున్న భాగమన్నారు. 18 ఏళ్లుగా ఒకే ఒక్క ఆలోచనతో ఉన్నా.. ?అది ఎప్పటికీ మసకబారకుండా చూసుకున్నానని అట్లీ ట్వీట్ చేశారు. అది నన్ను పరీక్షించడమే కాకుండా తీర్చిదిద్దేలా చేసిందన్నారు. ప్రతి సందర్భంలోనూ నాకు తోడుగా నిలిచిందని రాసుకొచ్చారు. నిజం చెప్పాలంటే... ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అట్లీ పోస్ట్ చేశారు.

## సినిమా పండగకు డేట్స్ ఫిక్స్.. 99, 100వ ఆస్కార్ వేడుకల షెడ్యూల్ విడుదల!




ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకునే ఆస్కార్ అవార్డుల వేడుకలకు సంబంధించి అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కీలక ప్రకటన చేసింది. రాబోయే 99వ మరియు 100వ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవ తేదీలను అధికారికంగా ఖరారు చేస్తూ షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం, 99వ ఆస్కార్ వేడుకను 2027 మార్చి 14న, అలాగే ప్రతిష్టాత్మకమైన 100వ ఆస్కార్ వేడుకను 2028 మార్చి 5న నిర్వహించబోతున్నట్లు ప్రకటించింది. హాలీవుడ్‌లోని డాల్బీ థియేటర్ వేదికగా జరగనున్న ఈ రెండు వేడుకలు ఏబీసీ నెట్‌వర్క్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. అయితే, 2029 నుంచి ఆస్కార్ చరిత్రలో పెను మార్పులు సంభవించబోతున్నాయి. సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న డాల్బీ థియేటర్ వేదికను వదిలి, 2029 నుంచి లాస్ ఏంజిల్స్‌లోని పీకాక్ థియేటర్‌లో ఈ వేడుకలను నిర్వహించాలని అకాడమీ నిర్ణయించింది. అంతేకాకుండా దశాబ్దాల పాటు కొనసాగిన టీవీ బ్రాడ్‌కాస్టింగ్‌కు స్వస్తి పలుకుతూ, 2029 నుండి ఆస్కార్ వేడుకలను నేరుగా యూట్యూబ్‌లో ప్రపంచవ్యాప్తంగా ప్రసారం చేయబోతున్నారు. 2026-2027 అవార్డుల సీజన్‌కు సంబంధించి, 2026 ఏడాది పొడవునా విడుదలయ్యే సినిమాలు అవార్డులకు అర్హత పొందుతాయని, 2027 జనవరి 21న నామినేషన్లను ప్రకటిస్తామని అకాడమీ స్పష్టం చేసింది. గత ఏడాది ప్రేక్షకుల నుంచి వ్యూస్ తగ్గిన నేపథ్యంలో గ్లోబల్ రీచ్ పెంచుకోవడానికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్ వైపు అడుగులు వేయడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## నేను ఇండస్ట్రీలో ఉన్నానంటే ఆ హీరోనే కారణం.. తన వల్లే..

తెరపై అవకాశాలు సంపాదించడం అంత ఈజీ కాదు. ఒక్క ఛాన్స్ రావడానికి కొందరికి ఏళ్లకు యేళ్లు పడుతుంది. మరికొందరికి వెంటనే అవకాశం వచ్చినా దాన్ని సద్వినియోగం చేసుకుని ముందుకు వెళ్లడం కష్టంగా మారుతుంది. అందులోనూ బుల్లితెర నుంచి వెండితెరకు షిఫ్ట్ అయ్యే క్రమంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. ఆ ఛాలెంజెస్‌ను దాటుకుని బుల్లితెర నటి అన్న ట్యాగ్ నుంచి స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకుంది మృణాల్ ఠాకూర్.

**సీరియల్ నుంచి సినిమాల్లోకి..**


2012లో ముజ్‌సే కుచ్ కేటి.. యే ఖామోషియాన్ సీరియల్‌లో నటించింది. తర్వాత అర్జున్, కుంకుమ భాగ్య సీరియల్‌లో యాక్ట్ చేసింది. ఆ తర్వాత మరాఠిలో ఒకే ఏడాది (2014) మూడు సినిమాలు చేసింది. అయినా మృణాల్ ఠాకూర్‌కు బ్రేక్ రాలేదు. మళ్లీ సినిమా చేయడానికి నాలుగేళ్లు పట్టింది. అయితే ఓ హీరోతో చేసిన యాడ్ వల్ల తన కెరీర్ మలుపు తిరిగిందంటోంది మరాఠి బ్యూటీ.

**ఆ హీరో వల్లే..**

మృణాల్ ఠాకూర్ తెలుగులో సీతారామం, హాయ్ నాన్న సినిమాలతో స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం డెకాయిట్. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. హీరో రణ్‌వీర్ సింగ్ నా లక్కీ చార్మ్. నేను చిత్రపరిశ్రమలో ఉండటానికి ఆయనే కారణం. కెరీర్ తొలినాళ్లలో మోడల్‌గా ఆయనతో కలిసి ఓ హెయిర్‌బ్రాండ్ యాడ్‌లో నటించాను. ఆ వాణిజ్య ప్రకటన రిలీజైన తర్వాతే చాలామంది దర్శకనిర్మాతలు నన్ను గుర్తించడం మొదలుపెట్టారు. అందుకే ఈ సక్సెస్ క్రెడిట్ అంతా ఆయనే ఇస్తాను. ఆయన నాకెంతో సాయం చేశారు. తనెప్పుడూ సానుకూల దృక్పథంలో ఉంటాడు.

**సినిమా**

ధురంధర్ మూవీలో అయితే నాకు రణ్‌వీర్ కనిపించలేదు, హంజా మాత్రమే కనిపించాడు. అంత అద్భుతంగా నటించాడు. ఆయన ఇలాంటి బ్లాక్‌బస్టర్స్ మరెన్నో అందుకోవాలి అని చెప్పుకొచ్చింది. కాగా రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన ధురంధర్ మూవీ గతేడాది డిసెంబర్‌లో విడుదలైంది. ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ అవగా.. ఈ ఏడాది మార్చి 19న దానికి సీక్వెల్ వచ్చింది. అదే ధురంధర్: ద రివేంజ్. రూ.1500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది.



## పెద్ది ఐటమ్ సాంగ్... యంగ్ హీరోయిన్‌కు ఛాన్స్!

రామ్ చరణ్ పెద్ది మూవీ కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బుచ్చిబాబు సనా డైరెక్షన్‌లో వస్తోన్న ఈ మూవీని రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్‌లో ఈ స్టోరీ ఉండనుంది. ఇటీవల రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా గ్లింప్స్ రిలీజ్ చేయగా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. రామ్ చరణ్ రెగ్లర్ లుక్ హైలెట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరిదశకు చేరుకుంది. అన్ని అనుకున్నట్లు జరిగితే ఏప్రిల్ 30న పెద్ది థియేటర్లలో సందడి చేయనుంది. ఈ మూవీలో ఓ స్పెషల్ ఐటమ్ సాంగ్ కూడా ఉండనుంది. ఈ పాటకు ఇప్పటికే మృణాల్ ఠాకూర్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా టాలీవుడ్‌లో మరో యంగ్ హీరోయిన్ పేరు వినిపిస్తోంది. ఇటీవలే కపుల్ ఫ్రెండ్లీ మూవీలో హిట్ కొట్టిన మానస వారణాసిని ఎంపిక చేసేందుకు మొగ్గు చూపుతున్నారని టాక్. యంగ్ హీరోయిన్ అయితే ఈ పాట మరింత హైలెట్ అయ్యేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ సాంగ్ చేసేందుకు మృణాల్ ఠాకూర్ నో చెప్పినట్లు సమాచారం. ??అయితే మానస వారణాసి ఎంపికపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అంతకుముందు మానస వారణాసి మహేశ్ బాబు మేనల్లుడు గల్లా జయదేవ్ హీరోగా నటించిన 'దేవకీ నందన వాసుదేవ' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.



The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.